నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
1
మంగళవారం | డిసెంబర్ 26,2023 | www.navatelangana.com

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎన్ఆర్ఐ పైళ్ల మల్లారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం యునైటెడ్ స్టేట్ ఆఫ్ అమెరికా పైళ్ల మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు..

ఫీల్డ్అసిస్టెంట్‌కు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఊదరి సంజీవ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి మానవ తా దృక్పథంతో 5,000 ఆర్థికసాయం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజీ ఉపసర్పంచ్ బత్తుల శ్రీహరి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు డాకోజి సతీష్, ఐతరాజు శ్రీకాంత్, జంగం సందీప్, ఊదరి రాజ్ కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

వేతన వెతలు..!

వీఆర్ఏలకు 5 నెలలుగా అందని జీతాలు

- ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్న ఉద్యోగులు
- భారంగా మారిన కుటుంబ పోషణ
- కొత్త ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి
- జిల్లాలో 791 మంది వీఆర్ఏలు



జిల్లాలోని గత ప్రభుత్వం క్రమబద్ధీకరించిన వీఆర్ఏలకు వేతనాలు రాక ఇబ్బందుల పడుతున్నారు. 5 నెలలుగా జీతాలు రాకపోవడంతో కుటుంబపోషణ భారంగా మారింది. రెవెన్యూ శాఖ ప్రక్షాళనలో భాగంగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించబడిన వీఆర్ఏలకు ఉద్యోగ గుర్తింపు (ఐడీ) కార్డ్సు లేకపోవడంతో సాలరీ అందక ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్నారు.

నవతెలంగాణ-నల్గొండటౌన్

జిల్లాలో 791 మంది వీఆర్ఏలు ఉండగా వారిలో 150 మంది వయసు పూర్తికావడం, చనిపోవడం జరిగింది. వీరి కుటుంబాల్లో అర్హులైన వారికి ఇస్తామని చెప్పిన సర్కార్ మిగిలిన 634 మందికి పలు హోదాల్లో ఉద్యోగోన్నతి కల్పిస్తూ నియామకాలు చేసింది. వారి అర్హతను బట్టి 124 మందిని జూనియర్ అసిస్టెంట్లుగా, 62మంది మున్సిపల్ వార్డు బాయ్స్ గా, 127 మంది రికార్డు అసిస్టెంట్లుగా నియమించిన ప్రభుత్వం192 మందిని మిషన్ భగీరథలో, 23 మందిని ఇరిగేషన్ శాఖలో లష్కర్లుగా నియమించింది. మిగిలిన వారిని పలు శాఖల్లో సర్దుబాటు చేసింది.

అందని వేతనాలు..

నాటి బీఆర్ఎస్ సర్కారు హయాంలో క్రమబద్ధీకరణలో భాగంగా వీఆర్ఏలను గత 2023 ఆగస్టు మాసంలో విద్యార్హతలను బట్టి ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించారు. ఉద్యోగ గుర్తింపు కార్డ్సు ఇవ్వకపోవడంతో, అప్పటి నుంచి 5 మాసాలుగా వేతనాలు మంజూరు చేయకపోవడంతో, ఆర్థిక ఇబ్బందులతో కుంటుబ పోషణ కష్టంగా మారుతుందని బాధిత ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఐడీ కార్డుల చిక్కు..

రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏల వ్యవస్థను వివిధ శాఖల్లో విలీనం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వారి పే స్కేల్ అమలుకు సంబంధించిన ఆదేశాలను జారీ చేయలేదు. ఫలితంగా వారికి ఐడీలను ఇవ్వలేదు. ఉద్యోగ గుర్తింపు కార్డు ఆధారంగానే రాష్ట్ర ఆర్థికశాఖ ద్వారా ఉద్యోగులకు వారి ఖాతాల్లో వేతన డబ్బులు జమ అవుతాయి. క్రమబద్ధీకరణలో భాగంగా వారికి శాఖల కేటాయింపు జరగగానే బాధిత ఉద్యోగులకు ఎంప్లాయిస్ ఐడీ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇవ్వలేదు. దీంతో బాధిత ఉద్యోగులకు నెలసరి వేతనాల మంజూరు ఇబ్బందిగా మారింది.

ఉద్యోగుల ఐడీ కార్డ్సు ఇవ్వాలి: షేక్ లతీఫ్ (వీఆర్ఏ జేఏసీ ప్రధాన కార్యదర్శి నల్లగొండ జిల్లా)



వీఆర్ఏలకు పేస్కేల్‌ను అమలు చేస్తూ వివిధ శాఖల్లో ఉద్యోగ నియామకం చేయడం సంతోషం. కానీ, ఎంప్లాయిస్ ఐడీలు లేకపోవడంతో వేతనాలు అందడం లేదు. గుర్తింపు కార్డ్సు అందజేసి సకాలంలో జీతాలు అందేలా కృషి చేయాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వం, పాలకులపై ఉన్నది.

ఆర్థిక ఇబ్బందులతో సతమతం : తుమ్మల శ్రీనివాస్ (రికార్డు అసిస్టెంట్ కనగల్ నల్లగొండ జిల్లా)



ఆగస్టు నెల నుంచి ఇప్పటి వరకు జీతాలు అందలేదు. 5 మాసాలుగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మా సమస్యలు పరిష్కరించి, సకాలలంలో వేతనాలు అందుతాయని ఆశిస్తున్నాం.



ప్రజా పాలన పకడ్బందీ నిర్వహణకు అన్ని ఏర్పాట్లూచేయాలి

- దరఖాస్తు ఫారం ప్రతి ఇంటికి చేరాలి
- దరఖాస్తులను ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుంది
- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఆర్థిక ప్రగతి పెంచేందుకు చేపట్టిన కార్యక్రమం ప్రజా పాలన కార్యక్రమమని విజయవంతం చేయడానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ రాహుల్ హేగ్డే , జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్.ప్రియాంక, ఏ.వెంకటరెడ్డి లతో కలిసి నియోజకవర్గ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంకోరకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఏర్పాట్లు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలన్నారు. డిసెంబర్ 28వ తారీకు నుండి జనవరి 6వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 31 జనవరి 1 తేదీన ప్రభుత్వ సెలవు దినం కావున ఆరోజు కార్యక్రమం ఉండదని తెలిపారు. ప్రజలనుండి దరఖాస్తు స్వీకరించే పథకాలు 1. మహాలక్ష్మి పథకం 2. రైతు భరోసా పథకం 3.గృహజ్యోతి పథకం, 4.ఇందిరమ్మ ఇల్లు పథకం,5. చేయుత పథకం, ఈ పథకాలపై అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామసభల నిర్వహణ ముందుగా చిన్న గ్రామపంచాయతీలను తీసుకోవాలని ప్రతి కుటుంబానికి ఒక దరఖాస్తు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజుకు రెండు గ్రామపంచాయతీలలో సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తాసిల్దార్లు, ఎంపీడీవోలు ,ఎంపిఓలు, ఎంఈఓలు, డిప్యూటీ తాసిల్దార్లు, టీములుగా ఏర్పాటు చేసుకొని కుటుంబాల వారిగా చిన్న జీపీలో 4 కౌంటర్లు ఏర్పాటు, మధ్యస్థ గ్రామాలలో 8 కౌంటర్లు, పెద్ద గ్రామపంచాయతీలలో 12 కౌంటర్లు ఏర్పాటు చేయాలని ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు , మధ్యాహ్నం ర2:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు రెండు సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తులను ప్రభుత్వమే ప్రజలకు అందజేస్తుందని అర్హులైన వాళ్ల దరఖాస్తులు వారి గ్రామంలో గ్రామ సభ జరిగిన రోజున అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలనపై ప్రతి గ్రామంలో మున్సిపల్ వార్డులో విస్తృత ప్రచారం చేపట్టాలని దండోరా చేపట్టాలని, ఒకరోజు ముందుగా టామ్ టామ్ వేయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలనకు సంబంధించి వాల్ పోస్టర్లు కరపత్రాలు ముద్రించాల్సిందిగా డిపిఓ యాదయ్యకు కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలు జరిగే ప్రాంతంలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డి ఎం ఎం హెచ్ ఓ కోటాచలం కు ఆదేశించారు. అంగన్వాడి సిబ్బంది ఆశాలు ప్రతి కుటుంబానికి దరఖాస్తు అందేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పోలీస్ సిబ్బంది గ్రామసభల వద్ద బందోబస్తు క్రౌడ్ మేనేజ్మెంట్ చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కిరణ్ కుమార్, ఆర్డీవోలు జగదీశ్వర్ రెడ్డి, సూర్యనారాయణ, డిడబ్ల్యూఓ జ్యోతి పద్మ, జెడ్పిసిఈఓ సురేష్ కుమార్ ,డిఎల్పిఓ రెడ్డి, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, ఎలక్షన్ డిటి శ్రీనివాసరాజు, ఈ సెక్షన్ సూపరిడెంట్ వాజిద్ అలీ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలను పరిశీలించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని యుపిఎస్ స్కూల్ ముత్యాలమ్మ గుడి వద్ద ఉన్న లచ్చి మల్ల నాగేశ్వరరావు భార్య ఎస్. విజయ కుమారి నడిపిస్తున్న షాప్ నెంబర్ 28 రేషన్ దుకాణాన్ని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మరియు సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సందర్శించారు. రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తున్న బియ్యాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 89 లక్షల కుటుంబాలకు నెలకు ఒక్కరికి 6 కిలోల చొప్పున సివిల్ సప్లై శాఖ రేషన్ బియ్యం సరఫరా చేస్తుందన్నారు. నాణ్యత ,ఇతర అంశాలపై డీలర్లతో మాట్లాడినట్లు తెలిపారు .ప్రభుత్వం కిలో బియ్యం 39 రూపాయల చొప్పున ఖర్చుపెట్టి కొనుగోలు చేసి ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు రేషన్ బియ్యాన్ని రైస్ మిల్లర్లు ఇతరులు గాని రీసైక్లింగ్ చేసిన బ్లాక్ మార్కెట్లో అమ్మిన కఠిన చర్యలు తప్పవన్నారు. గతంలో ఉన్న బబీఆర్ఎస్ ప్రభుత్వం ఆ సమర్థ విధానాల వల్ల నేడు సివల్ సప్లై కార్పొరేషన్ శాఖ అప్పులు 56 వేల కోట్లకు చేరాయని అదేవిధంగా పదకొండు వేల కోట్ల నష్టాలు ఉందన్నారు. ప్రతి సంవత్సరం మూడువేల కోట్ల వడ్డీ కడుతుందన్నారు. 22 వేల కోట్ల ధాన్యం నిలువలను గత ప్రభుత్వం రైస్ మిల్లర్ల నిలువ వద్ద ఉంచిందన్నారు దీనిపై సమీక్ష చేస్తున్నామని తెలిపారు. ధాన్యం సేకరణ పద్ధతులను రేషన్ వ్యవస్థను మరింత మెరుగుపరిచి ప్రజలకు నాణ్యమైన బియ్యం అందేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి నాగన్న గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్ ఇతర నాయకులు పాల్గొన్నారు.





భువనగిరి ఎంపీ బరిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి..?

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలం, గ్రామానికి చెందిన చామల కిరణ్ కుమార్ రెడ్డి 2005 సంవత్సరం నుంచి 2006 వరకు ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2006 నుంచి 2008 వరకు ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీ గా పనిచేశారు. 2007 నుంచి 2008 రాహుల్ గాంధీ డిస్కవరీ ఇండియా , టాస్క్ ఫోర్స్ మెంబర్ గా పని చేశారు. 2008 నుంచి 2009 ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా ,2009 నుంచి 2011 తమిళనాడు, కేరళ , లక్షద్వీప్, అండమాన్ , నికోబార్,పాండిచ్చేరి ఇండియన్ యూత్ కాంగ్రెస్ భారత ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2017 నుంచి 2021 టీపీసీసీ స్పోక్స్ పర్సన్ గా పని చేశారు.

గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట పట్టణం, సిఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం, పాత గుట్ట చౌరస్తాలో యాదగిరిగుట్ట పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పప్పు కుమార్ బల్మికి జనగాం, అనే వ్యక్తి టీవీఎస్ పైన వస్తుండగా ఆపి తనిఖీ చేయగా అతని దగ్గర సుమారు 129 గ్రాముల గంజాయి దొరికింది. అతనిని ప్రశ్నించగా గంజాయి అమ్మటానికి వచ్చిన అని తెలిపినాడు. పోలీసులు కేసు నమోదు చేసి అతన్ని రిమాండ్ కి తరలించారు.

టీజీఎల్ఏ కోశాధికారిగా పిడమర్తి ఉపేందర్

నవతెలంగాణ -కోదాదరూరల్



రాష్ట్ర ప్రభుత్వ అధ్యాపకుల సంఘం కోశాధికారిగా మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన పిడమర్తి ఉపేందర్ సోమవారం ఎన్నిక కావడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. చిన్నతనం నుంచి కష్టపడి చదివి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అవరోధించాలని కోరారు. గ్రామంలో రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన సందర్భంగా పిడమర్తి గాంధీ, పిడిమర్తి రాంబాబు, పిడమర్తి శీను, నాగరాజు, సంజీవ్ గాంధీ, సతీష్, లక్ష్మయ్య, రోశయ్య, ప్రసాదు, నాగరాజు ఎన్నికైనందుకు హర్షం వ్యక్తం చేశారు.

క్యాంపునకు 16 బీఆర్ఎస్ అసంతృప్తి కౌన్సిలర్లు

- పనుల కోసం భువనగిరి వచ్చిన 11 మంది కౌన్సిలర్లు
- సోమవారం సాయంత్రం 11మందితో పాటు మరో 4 కౌన్సిలర్లు క్యాంపులో

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్యను గద్దె దింపేందుకు బీఆర్ఎస్అసంతృప్తి కౌన్సిలర్లు పట్టువీడడంలేదు. ఈ నెల 21 తేదిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు సాయంత్రం పోరుగు రాష్ట్రాం బాపట్ల బీచ్‌లకు ఈ నెల 25వ తేది ఉదయం భువనగిరికి చేరుకున్నారు. తిరిగి సాయంత్రం 11 మందితో పాటు మరో నాలుగు కలిపి మొత్తం 16 మంది కౌన్సిలర్లు పోరుగు రాష్ట్రానికి వెళ్లారు. ఈ నెల 27 వతేదిన కలెక్టర్‌కు ఆవిశ్వాస తీర్మానం ఇస్తున్న నేపథ్యంలో తీర్మాణ పత్రాలపై సంతకాలు చేయడంతో పాటు, తీర్మాన కాపి ఇచ్చిన తరువాత తేదిప్రకటించే వరకు మరో సారి వెళ్లేందుకు పకడబ్బందీగా వెళ్లేందుకు సోమవారం ఉదయం భువనగిరికి వచ్చారు. స్థానికంగా ఉన్న బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి సంతకాలు చేసి క్యాంపు వెళ్లిన కౌన్సిలర్లు ఉన్న సందేహాలను పూర్తి స్థాయిలో పరిష్కరింస్తామని హామి ఇచ్చినట్లు పేర్కొన్నారు. సమావేశం ఒకే దగ్గర కాకుండా నాలుగు గ్రూపులుగా విభజించి తీర్మాన కాపీపై సంతకాలు చేశారు. ఒకే వాహనంలో అందరు కాకుండా నాలుగురికి ఒక వాహనం చొప్పున కేటాయించారు. భువనగిరి నుంచి 14 మంది హైదరాబాద్‌కు సాయంత్రం తరలివెళ్లారు. హైదరాబాద్‌లో ఇద్దరు కౌన్సిలర్లు వీరితో కలవనున్నారు. రాత్రి హైదరాబాద్‌లో బస చేసి మంగళవారం ఉదయం శ్రీశైలంకు ప్రణాళిక రూపొద్దించుకున్నారు. ఈ నెల 27న నేరుగా కలెక్టర్ కార్యాలయంకు చేరుకుటామని కౌన్సిలర్లు తెలిపారు.

డబ్బులు ఇవ్వటంలో వెనకా ముందు ?

బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు ప్రస్తుత చైర్మెన్, వైస్ చైర్మెన్ డబ్బులు ఇవ్వడానికి వెనుక ముందు ఆలోచిస్తున్నారు. వారి పెట్టిన డిమాండ్లు అమలు పరచడానికి సుముఖంగా లేరు. ఒక్కొక్కరికి మొదట ఐదు లక్షలు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేయగా చర్చలు అనంతరం తర్వాత మూడు లక్షల రూపాయలు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేసినట్లు సమాచారం.

ఆర్ఎంపీలే ఆపద్బాంధవులు

- కాంగ్రెస్‌కు డాక్టర్లే అండ
- సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 17వ వార్షికోత్సవ మహాసభలో మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



గ్రామీణ ప్రాంతాలలో రోగులకు సేవలు అందించే ఆర్ఎంపీలే అసలైన ఆపద్బాంధవులని రాష్ట్రరోడ్డు భవనములు, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం సుశ్రుత గ్రామీణ వైద్యుల 17వ వార్షికోత్సవం నల్లగొండ పట్టణంలోని సోమవారం సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం భవనములో జరిగింది. ముందుగా గ్రామీణ వైద్యులు జిల్లా కేంద్రం నుండి బైపాస్ సంఘం భవనం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీలు తమ వద్దకు వచ్చే రోగులను ప్రైవేటు ఆస్పత్రులకు పంపకుండా ప్రభుత్వ ఆస్పత్రులకు పంపించాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని రకాల రోగాలకు అధునాతన వైద్య సేవలు అందుతున్నాయనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని ఆర్ఎంపీలను కోరారు. ఆర్ఎంపీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం భవనం నిర్మాణం కోసం రెండు లక్షల రూపాయలను అందజేశారు. డీఎంహెచవో అన్నిమళ్ల కొండల్ కొండల్‌రావు మాట్లాడుతూ గ్రామాల్లో, మారుమూల ప్రాంతాల్లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలు ప్రభుత్వ పథకాలను, ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు తమ వంతు సమాజ బాధ్యతగా వివరించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీలు వృత్తిని అధిగమించి వైద్యం చేస్తే వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. సుశ్రుత గ్రామీణ వైద్య సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పొనుగోటి హన్మంతరావు మాట్లాడుతూ కనీసం వసతులు లేని గ్రామాల్లో ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉంటూ ఆర్ఎంపీలు వైద్యం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలకు గతంలో జరిగిన శిక్షణ తరగతులను తిరిగి నిర్వహించాలని, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేయాలని కోరారు. ఆర్ఎంపీలు పారామెడికల్ కోర్సుకు అప్లై చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరారు. మంత్రి పదవి చేపట్టి మొదటిసారిగా 17వ వార్షికోత్సవానికి వచ్చిన మంత్రిని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, నల్గొండ జడ్పీటీసి వంగూరు లక్ష్మయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ భాస్కర్ గౌడ్, స ఘం రాష్ట్ర అధ్యక్షులు నీతి రాజేశ్వరరావు, సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి శ్రీనివాసా రాజు, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దాసోజు సత్యానారాయణ చారి , రాష్ట్ర అధికార ప్రతినిధి రవీంద్ర చారి, జిల్లా ఉపాధ్యక్షులు పాలకూరి వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి గోగిరెడ్డి నరసింహారెడ్డి, ప్రచార కార్యదర్శి న సిరుద్దీన్, కోశాధికారి చో ల్లేటి బ్రహ్మచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాడి నరసింహ, కంబాల శివ లీల, కంచర్ల ఏకాంబరా చారి, వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన కౌన్సిలర్ సంపత్ రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్నంలో నీ మూడో వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆదివారం వార్డు కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి కాంట్రాక్టర్ వేముల వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో వార్డులో నిర్మాణం అవుతున్న రోడ్డు డ్రైను పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు ప్రస్తుత మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి గతంలో పార్లమెంటు సభ్యులుగా ఉన్న సమయంలో మంజూరు చేసిన నిధులతో ఈ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు వార్డులోఉన్న సమస్యలను దశలవారీగా పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో సులువ చంద్రశేఖర్ గంజి చందు పాల్గొన్నారు.

ఘనంగా ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి



కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్‌తాడోజు శ్రీకాంత్ రాజు 44వ జన్మదిన వేడుకలను తిరుమలగిరి మండల కేంద్రం చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన పుట్టినరోజు కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల నాయకులు కత్తి శ్రీనివాస్, తుంగతుర్తి నియోజకవర్గం నాయకులు గుగులోత్ జయపాల్ నాయక్,తాడోజు ఆచారి, గజ్జి రవి,గ్రామ అధ్యక్షులు లావుడ్య వెంకన్న,గోడి సైదులు,భాస్కర్, నాగరాజు, బానోత్ రమేష్,సుమన్, మహేందర్, సునీల్ మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

శాంతి, సహనాలకు ప్రతీక క్రిస్మస్

- మహోన్నత క్షమాగుణ సంపన్నుడు ఏసుక్రీస్తు
- మూడోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సూర్యాపేట...

శాంతి, సహనాలకు క్రిస్మస్ ప్రతీక అని ఏసుక్రీస్తు మహోన్నత క్షమా గుణ సంపన్నుడని శాసనసభ్యులు, మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కొనియాడారు. సోమవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్ లో గల సిల్వి సిలోయం చర్చ్, రాజీవ్ నగర్ లో గల గ్రెస్ చర్చ్, శ్రీరామ్ నగర్ లో గల మన్నా చర్చ్, చర్చి కాంపౌండ్ లో గల సెయింట్ బాప్టిస్ట్ చర్చ్ లలో ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొని, కేక్ కట్ చేసి.. నూతన క్యాలెండర్ లను ఆవిష్కరించి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త మానవాళి పట్ల ప్రేమ, నిస్సాహాయిల పట్ల జాలి,అవధులు లేని త్యాగం, సడలని ఓర్పు, శత్రువుల పట్ల కుడా క్షమాగుణం కలిగి ఉన్న కరుణా మయుడు ఏసుక్రీస్తు అని ఆయన అన్నారు. ఆయన బోధనలు, శాంతి సామరస్యాలను ఇనుమడింప చేస్తామన్నారు. సర్వమతలా సమ్మేళనానికి తెలంగాణా రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఆయన ముందు చూపుతో తొమ్మిదిన్నరేండ్లు నిరంతర అభివృద్ధి పాలనతో శాంతి సమరస్యలతో ఐక్యతను పెంపొందించారన్నారు. అన్ని కులమతాల పండుగలు ప్రశాంత వాతావరణంలో కలిసికట్టుగా జరుపుకోవడమే అందుకు నిదర్శనమన్నారు. సూర్యాపేటలో అన్ని కులమతాల ప్రజలు తనను మూడోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించారని అందరి నమ్మకాన్ని నిలబెడుతూ సూర్యాపేట ను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తాన్నారు. ఈ వేడుకల్లో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,బి.ఆర్.యస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాల సైదులు,కౌన్సిలర్ బాషా,జెడ్పిటిసి జీడీ భిక్షం, నాయకులు అనుములపురి రవిబాబు, ఉప్పల ఆనంద్, పూర్ణ శశికాంత్, మద్ది శ్రీనివాస్ యాదవ్, రమా కిరణ్, గుండపునేని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ పండుగ సందర్భంగా సోమవారం స్థానిక 4వ వార్డు,ఖాసింపేటలోని బేతెస్థ ప్రార్ధన మందిరంలో బిషప్ దుర్గం ప్రభాకర్ -కరుణ శ్రీ(హెప్సిబా)ల ఆధ్వర్యంలో క్రీస్తు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా సీనియర్ న్యాయవాది,ఏ. జి. పి గుడుపుడి వెంకటేశ్వర్ రావు , డా. ఊర రాంమూర్తి యాదవ్ లు పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు.100 మంది వితంతు, వృద్ధా క్రైస్తవులకు పేదలకు



తుంగతుర్తి...

దుస్తులు పంపిణీ చేశారు, బిషప్ డా దుర్గం ప్రభాకర్ క్రైస్తవ ప్రజందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుగ క్రిస్మస్ పేర్కొన్నారు. దేవుడు మానవ రూపంలో మానవజాతి పాపాలను తొలగించడానికి భూమిపైకి వచ్చాడన్న కారణంగానే క్రిస్మస్ జరుపుకోవాలని, అదే క్రిస్మస్ పండుగకు ప్రధాన ఉద్దేశంగా ఉండాలన్నారు.వివిధ దేశాల్లో క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించే వేడుకల్లో కొన్ని క్రైస్తవ పూర్వపు పద్ధతులు, కొన్ని లౌకిక విధానాలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమం లో అర్చ్ బిషప్ యం. పి. హెచ్. హెచ్ మోజెస్,పల్లెటి సైమన్ రాజు,వాస సాగర్,యాడవెల్లి యేసుపాదం, మీసాల తీతు, బాబు, ఉపేందర్,సురేష్, కళింగ రెడ్డి, సతీష్, వెంకట్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యేసు క్రీస్తు పుట్టుక ప్రపంచానికి వెలుగు అని, పాపుల నుండి రక్షించడానికి ఏసుక్రీస్తు ప్రపంచానికి, మానవాళికి జన్మించాడని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.పవిత్ర క్రిస్మస్ పండుగ సందర్భంగా సోమవారం స్థానిక సెంటినరి బాప్టిస్ట్ చర్చి లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు.క్రీస్తు పుట్టుకకు ఒక చరిత్ర ఉన్నదని క్రీస్తు మార్గం ప్రతి వ్యక్తి అనుసరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి,పోతు భాస్కర్,పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ల రమేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యం.డి.అంజద్ అలీ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బైరు నాగరాజు గౌడ్,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అక్కేనపల్లి జానయ్య,జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ యలగందుల సాయినేత, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి,సేవదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, పట్టణ కాంగ్రెస్



మఠంపల్లి...

మైనారిటీ సెల్ అధ్యక్షుడు గౌస్, నాని,గద్దల శిరీష చంద్రశేఖర్, చింత జానకి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఏసుక్రీస్తు పుట్టుక ప్రపంచానికి వెలుగు అని, పాపుల నుండి దేశాన్ని, మానవాళిని రక్షించడానికి ఏసుక్రీస్తు జన్మించాడని,క్రీస్తు మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ అన్నారు.సోమవారం పవిత్ర క్రిస్మస్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని పాతబడి దగ్గర ఉన్న సి.ఎస్.ఐ చర్చి లో ప్రార్ధనలలో పాల్గొని,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు.ఈ మేరకు శాంతి సహనాలకు క్రిస్మస్ ప్రతీక



చివ్వేంల...

అని,ఏసుక్రీస్తు మహోన్నత క్షమా గుణ సంపన్నుడని,తన దేహానికి సిలువ వేసి,ఇబ్బందులకు గురి చేసిన వారిని కూడా క్షమించండి అంటూ వేడుకున్న దయా హృదయుడని,అటువంటి మహనీయుల బోధనలు ఆచరణీయమన్నారు. ఈ సందర్భంగా చర్చి అభివృద్ధి కోసం 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని,ఎంపీపీ కవిత రాములు గౌడ్ చర్చి ఫాదర్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్,చర్చి ఫాదర్ ముత్తయ్య,వీరయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం అర్థరాత్రి ప్రార్థనలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మఠంపల్లి :రాష్ట్రంలో పేరుగాంచిన మండల కేంద్రంలోని సువార్త దేవాలయం చర్చిలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈనెల 24 ఆదివారం అర్ధరాత్రి జరిగిన ప్రార్థనలో భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు. మండలం అనేక గ్రామాల్లో ఉన్న చర్చల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో వేలాది మంది క్రైస్తవ భక్తులు ప్రార్థనలో పాల్గొని ఏసుక్రీస్తును కీర్తించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ మార్లిన్ పసల, కాంగ్రెస్ నాయకులు సామల శివారెడ్డి,మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి కిషోర్ రెడ్డి, తన్నీరు మల్లికార్జున్, కోతి సంపత్ రెడ్డి, బచ్చలకూరి బాబు, వల్లభదాస్ మహేష్‌గౌడ్, చిలక గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

చివ్వేంల : క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా చర్చిలు భక్తులతో కోలాహలంగా మారాయి. క్రైస్తవ మతస్థులు ఉదయం నుంచే భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ఏసుక్రీస్తు జన్మదిన వేడుకల సందర్భంగా పాస్టర్‌లు, క్రైస్తవ మతపెద్దలు, బిషప్‌లు క్రీస్తు సందేశాన్ని భక్తులకు అందజేశారు. ఖాసీంపేటలో బేతెస్థ మందిరంలో బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు,సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్-కరుణ శ్రీ(హెప్సిబా) ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతు, పేద క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేశారు. అదేవిధంగా చివ్వేంల మండల కేంద్రంలోని మన్నా చర్చిలలో పాస్టర్ సామ్యేల్-



పాలకీడు...

ఎస్తేరు రాణి ఆధ్వర్యంలో ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు .క్రీస్తు జననానికి సంబంధించిన వృత్తాంతాన్ని పశువుల పాక.. క్రిస్మస్ ట్రీలు, చర్చిలో విశేషాలంకరణలతో శోభాయమానంగా అలరించాయి.లు కార్యక్రమాలలో సీనియర్ న్యాయవాది గుడపురి వెంకటేశ్వర్ రావు ఏ. జి. పి సూర్యాపేట, డా. ఊర రాంమూర్తి యాదవ్, బిషప్ యం. పి. హెచ్. హెచ్ మోజెస్,పల్లెటి సైమన్ రాజు,వాస సాగర్, యాడవెల్లి యేసుపాదం, మీసాల తీతు, బాబు, ఉపేందర్, సురేష్, కళింగ రెడ్డి, సతీష్, వెంకట్, శేఖర్, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్న మధుకర్ రెడ్డి, కొణతం అప్పిరెడ్డి, సమ్మయ్య, నంద్యాల నరేష్ రెడ్డి , వల్దాస్ వెంకన్న , సీపీఐ మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాంబాబు , వేముల చిన్న , వల్దాస్ వీరయ్య , బొప్పని అనిల్ , లింగం సురేష్ , బొప్పాని సృజన్ తదితర పాల్గొన్నారు.

పాలకీడు : క్రిస్మస్ సందర్భంగా పాలకవీడు మండల క్రైస్తవ సోదరులకు ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.మీగడం పహాడ్ తండ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలలో పాల్గొని మాట్లాడుతూ దైవ కుమారుడు జీసస్ మానవుడిగా జన్మించిన రోజును ప్రపంచమంతా క్రిస్మస్‌గాజరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు మూడు బిక్షం, రూపవత్ బాలు సంఘపెద్దలు వీరన్న,సైదు ,సైథా,నాగు,శివ,తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తాడోజు శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రం లో సోమవారం ఫౌండేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దువ్వ గిరి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పౌడేషన్ జిల్లా నాయకులు తునికి బద్రి గౌడ్, తాందారి ప్రతాప్ గౌడ్, కొండా మధు, వెంకట నారాయణ, వెంకటేష్, గణేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పట్టణంలో నయానగర్ లో పాస్టర్ రెవరెండ్ వి యేసయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ కోఆప్షన్ నెంబర్ వంటపాక జానకి ఏసయ్య , జిల్లా పిఆర్టియు అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య, రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ ఉపాధ్యక్షులు బానోతు జగ్గునాయక్, హెడ్ కానిస్టేబుల్ జాన్, సోంపు నాగేశ్వరరావు, సెలవరాజ్ శ్రీనివాస్ మోజస్, కళ్యాణ్, మౌనిక, మేరమ్మ,



మద్దిరాల...

శారా ,రాంబాబు ,సీత, భాగ్యశ్రీ, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మద్దిరాల మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ విద్యవేత్త నాగెల్లి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ పర్వదినం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిరుపేదలకు విందు మరియు బట్టల పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా %శూాక్మీజజ% సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు యాదవ్, సుధాకర్ రెడ్డి ,శ్యామ్,రఘు, తుంగతుర్తి బ్లాక్ మహిళా అధ్యక్షులు పచ్చిపాల సుమతి వెంకన్న యాదవ్ రెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ మండల ఎస్సి అధ్యక్షులు బార్పటి ఉపేందర్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఫాస్టర్ సైమన్ చార్లెస్ రెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులు దగ్గుల మల్లయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోడి కుమార్ యాదవ్, %చీూఖక్మీ% జిల్లా ప్రధాన కార్యదర్శి కుజ ఎల్లేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకులు మోత్కూర్ వెంకటేశ్వర్లు మృతి

నవతెలంగాణ-గరిడేపల్లి



మండల కేంద్రంలో సీపీఐ(ఎం) నాయకులు మోత్కూర్ వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్, సీఐటీయూ నాయకులు నీలా రామ్మూర్తి వెంకటేశ్వర్ల పార్థివ దేహం పై ఎర్ర జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గరిడేపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ రెండు పర్యాయాలు పార్టీ వార్డు సభ్యునిగా ,గ్రామ శాఖ కార్యదర్శిగా ,మండల కమిటీ సభ్యునిగా పనిచేశారని అదేవిధంగా ఎఫ్‌సిఐ కార్మికుడిగా పనిచేస్తూ సీఐటీయూ నాయకునిగా కార్మిక సమస్యలపై వాటి పరిష్కారం కోసం నిరంతరం పనిచేసిన వ్యక్తిని కొనియాడారు, ఆయన మరణం పార్టీకి , కార్మిక ఉద్యమానికి తీరని లోటన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు అంజన్ రెడ్డి , కార్మిక నాయకులు నరసింహారావు ,కొలిపాక సతీష్ ,ధనమూర్తి వెంకన్న, రాములు పతాని సైదులు, వీరయ్య ,వీరబాబు ,తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 26/12/2023 మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు, ఉచిత గుండె వైద్య నిబిరం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ హాజరగుచున్నారని కావున మండల ప్రజలందరూ విచ్చేసి లయన్స్‌క్లబ్ వారి సేవలను పొందగలరని తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ కోరారు.

ఘనంగా శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మద్దిరాల



ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తాడోజు శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రం లో సోమవారం ఫౌండేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దువ్వ గిరి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పౌడేషన్ జిల్లా నాయకులు తునికి బద్రి గౌడ్, తాందారి ప్రతాప్ గౌడ్, కొండా మధు, వెంకట నారాయణ, వెంకటేష్, గణేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నృసింహుని నిత్యకల్యాణం

నవతెలంగాణ-మఠంపల్లి



శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్య కళ్యాణం సోమవారం దేవాలయ అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజనేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. కళ్యాణం లో పాల్గొన్న దంపతులు జిగురు అచ్యుత నరసింహార శర్మ రాధ, కే వెంకటేశ్వరరావు కవిత, సిహెచ్ శేషగిరిరావు రాధా, కంభం మణికాంత్ పూజిత, బి శ్రీనివాసుల చక్రవర్తి, పోల వెంకటేశ్వర్లు జయప్రద, మొగిలి కోటేశ్వరరావు శ్రీలత, మామిడాల లక్ష్మీనరసింహారావు స్వాతి, గట్టు వెంకటేశ్వర శాస్త్రి సీత, మేడిపల్లి శ్రీనివాస ప్రసాద్ వాణి దంపతులు పాల్గొన్నారు.

వైభవంగా దత్తాత్రేయ జయంతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని సాయిబాబా మందిరంలో సోమ మంగళవారం జరిగే దత్తాత్రేయ జయంతి ఉత్సవాలను మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవికౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన దత్తాత్రేయ పూజా కార్యక్రమాలు ఊరేగింపు నగర సంకీర్తన భిక్షాటన తదితర కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సాయిబాబా మందిరం అర్చకులు రెంటాల సతీష్ శర్మ కోశాధికారి తొడుపునూరిశేఖర్ జాయింట్ సెక్రెటరీ ఆకుల రాము గుండా రమేష్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు మైలవరపు నాగేశ్వరరావు గోపయ్య భాస్కర్ ప్రతాపరెడ్డి వంకాయల పద్మ తమ్మన సుజాత ఓరుగంటి రాజ్యలక్ష్మి వెంకటలక్ష్మి సీత పద్మ కీర్తన నాగమణి తదితరులు పాల్గొన్నారు

10 ఏండ్లుగా స్వాములకు అన్నదానం అభినందనీయం

- వెంకటనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్



10 ఏండ్లుగా అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. సోమవారం వారి మనవడు సంతోష్ సాత్విక్, సింధుల పుత్రుడు నాగ ఉమా యశ్వన్ జన్మదినం సందర్భంగా వారి సతీమణి రాయపూడి స్వరాజ్యలక్ష్మితో కలిసి పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలంలో గల సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలి శ్రీనివాస్ నాయుడు నిత్యం 500 మంది స్వాములకు గత పది సంవత్సరాలుగా అన్నదానం చేయడం అభినందనీయం అన్నారు. వారికి అయ్యప్ప స్వామి కరుణా,కటాక్షాలుఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఓరుగంటి. కిట్టు, కంచుకొమ్ముల. శంకర్, సీతారాం సింగ్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

బైక్, బస్సుని వెనుక నుండి ఢీ కొన్న లారీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల పరిధిలోని లింగాల గ్రామ ఎక్స్ రోడ్డు వద్ద బైక్ ను, ఆర్టిసి బస్సును కారును ఢీ కొన్న ఘటన సోమవారం చోటు చేసుకుంది. ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఖదీర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట నుండి మిర్యాలగూడ వైపుగా వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న కారుకు పక్కనుండి తగిలించి దాన్ని తప్పించబోయి లింగాల ఎక్స్ రోడ్డు వద్ద పాసింజర్లను దింపేందుకు ఆగిన బస్సును, దాని వెనకే ఉన్న బైక్ ను వెనుక నుండి ఢీ కొట్టింది. కాగా హుజూర్ నగర్ కు చెందిన బైక్ ప్రయాణికులు చల్ల నవీన్ వెనక నుండి అతివేగంగా వస్తున్న లారీని గమనించి తన మిత్రుడు షన్నుతో పక్కకు దుకడంతో స్వల్ప గాయాలయ్యి పేను ప్రమాదం తప్పింది. బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదాలు జరగకపోగా కార్, బైక్, బస్సులకు ఆస్తి నష్టం వాటిల్లింది.

శ్రీనివాస కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల



ధనుర్మాసోత్స వాలలో భాగంగా నేరేడుచర్ల లోని ఎస్ ఆర్ కె రెసిడెన్సి అపార్ట్మెంట్ ఆవరణలో సోమవారం శ్రీ శ్రీనివాస కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరిగింది. వేద పండితులు వంగీపురం పవన్ కుమారాచార్యులు, రామకృష్ణమాచార్యులు, అఖిల్ కుమారాచార్యులు, రాఘవాచార్యులు లు సాంప్రదాయబద్ధంగా,అత్యంతభక్తిశ్రద్ధలతో తిరుమలతిరుపతి కొండపై జరిపే విధంగా వేదమంత్రోచ్చారణలతో వైభవంగా కళ్యాణ వేడుకలు జరిపించారు. అపార్ట్మెంట్ కు చెందిన పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. కళ్యాణ వేడుకలలో భోనగిరి అంజయ్య, రాచకొండ శ్రీనివాసరావు, ఆరిబండి కిరణ్ కుమార్, కంది బండ హరిబాబు, సుంకర క్రాంతి కుమార్, యాగా శ్రీనివాసరావు, రాసంశెట్టి రాంబాబు, నీలా శ్రీనివాసరావు, ఓరుగంటి భాస్కర్, శ్రీరామ్ సత్యనారాయణ, రామకృష్ణ , అల్లు నాగభూషణం, గరిణె కామేశ్వరరావు, శ్రీను, కురు వెళ్ళ రవి, అరబండి వెంకటేశ్వరరావు, రావులపల్లి రోశయ్య జగిని శ్రీను, నరేందర్ , రామోజీ,కృష్ణారావు,మట్ట య్య, మధు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పెయి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి

భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పెయి 99 వ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని చౌరస్తా లో బిజెపి నాయకులు కడియం రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ వాజ్‌పెయిలాంటి నాయకుడి మార్గదర్శకత్వంలో నేటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దీన్ దయాల్, కొండ సోమయ్య, చిర్రబోయిన హనుమంతు, సుభాష్ రెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాస్ రెడ్డి, సోమిరెడ్డి, నిర్మాల మల్లయ్య, మూల వెంకట్ రెడ్డి, వేల్పుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన దేవాలయ నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల కేంద్రంలోని సీతారాంపురం కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర నూతన దేవాలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన కొండ రాములు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కొండ శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులు రూ. రెండు లక్షల దేవాలయ నిర్మాణానికి గాను విరాళంగా చెక్కును దేవాలయ నిర్మాణకర్త భిక్షంరెడ్డికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా భిక్షంరెడ్డి మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, వార్డ్ సభ్యులు బంటు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఐఐటి విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని పెద్దనేమిల గ్రామానికి చెందిన నిరుపేద ఐఐటి విద్యార్థి చిప్పలపల్లి అభినయకి మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి సోమవారం 5 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువు పట్ల ఆసక్తి ఉండి ఉన్నత లక్ష్యం సాధించాలనే కోరిక ఉన్న విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో తన వంతు సహాయం చేశానని, భవిష్యత్తులో నిరుపేద విద్యార్థులకు తాము అండగా ఉంటామని అన్నారు , విద్యార్థి తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎం జె ఎఫ్ లైన్ డిస్ట్రిక్ జీఎస్టీ కోఆర్డినేటర్ జెల్ల దశరథ సహకారంతో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో గల నివాసం లేని నిరుపేదలైన వృద్ధులకు చలికాలంలో ఇబ్బంది పడుతున్న వృద్ధులకు 35 మందికి దాత దశరథ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ సేవలు నిరుపేదలకు అందించడంలో విరివిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ కె సీతారామరెడ్డి, క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి క్లబ్ ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, కర్రీ సూర్యనారాయణ రెడ్డి క్లబ్ సభ్యులు లక్ష్మారెడ్డి, రంగారెడ్డి ,మాతంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎమ్మెల్యేకు కుంభంకు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా సభ్యులు భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ని కలిసి రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఆహ్వానించారు. త్రైక్వాండో అసోసియేషన్ ఆఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జ్ కొండ్రెడ్డి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ త్రైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ కురువ శ్రీహరి, ప్రెసిడెంట్ ముట శ్రీనివాస్ ఆదేశాల మేరకు తైక్వాండో రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ 2023-24 పోటీలు ఈనెల 27వ ,28 వరకు స్థానిక ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న తెలిపారు. ఈ పోటీల్లో రాష్ట్ర అన్ని జిల్లాల నుండి సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొనున్నట్లు చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండ్రెడ్డి శ్రీకాంత్, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ కొండ సైదులు, సీనియర్ కోచ్ ఓరుగంటి రవికుమార్ పెండ్యాల వెంకటేష్, రెడ్డి వినోద్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్ కు కాంపౌండ్ వాల్ ఎంపీ నిధుల ద్వారా 5 లక్షలు రూపాయలతో భువనగిరి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తంగేలపల్లి కల్పన శ్రీనివాస చారి, ఎంపీటీసీ కంచి లలిత మల్లయ్య, ఉప సర్పంచ్ మదన్ కర్మలమ్మ జార్జ్, వార్డు సభ్యులు కంచి మహేష్, రేగు శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు పోత్నాక్ ప్రమోద్ కుమార్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, నానం కృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

'దేశంలో అసమానతలకు కారణం మనుస్మృతే'



నవతెలంగాణ-భువనగిరి

ప్రపంచంలో ఎక్కడా లేనంతగా భారతదేశంలో సామాజిక అసమానతలను సృష్టించి, వివక్షతలకు కారణమైనది మనుధర్మ శాస్త్రమేనని కేవీపీఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండమడుగు నర్సింహ, మున్సిపల్ మాజీ చైర్మెన్‌బర్రె జహంగీర్ మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ మతోన్మాద శక్తులతో ఈ దేశానికి భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడ్డదని దేశ రక్షణ కోసం భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం అందరం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. సోమవారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఎమ్మార్పీఎస్ ఇతర సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు మను ధర్మ శాస్త్రానికి సంబంధించిన ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅశాస్త్రీయమైన మనుధర్మ శాస్త్రాన్ని నిషేధించాలన్నారు. ఈ దేశ బహుజన సామాజిక వాదులంతా మనువాదాన్ని ఈ దేశ మట్టిలోనే పాతరేయాలని పిలుపునిస్తూ 1927 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మను ధర్మ శాస్త్రాన్ని మహారాష్ట్రలోని రాయగడ్ జిల్లాలో వేలాది మంది దళిత బహుజనలతో కలిసి దహనం చేశారని తెలిపారు. అసంబద్ధమైన, అనాగరికమైన ఆలోచనల ద్వారా వేల సంవత్సరాలుగా మనుషుల మధ్య సామాజిక అంతరాలు సృష్టించింది మనుస్మృతేనని వారన్నారు.కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటికల దేవేందర్ మాట్లాడుతూ మన రాజ్యాంగాన్ని రక్షించుకుని మనువాదాన్ని పాతరేద్దామని అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి మౌలిక పునాదులుగా ఉన్న ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, ఫెడరలిజం, సామాజిక న్యాయం వంటి వాటిని పెకిలిస్తుందన్నారు. ఐక్యంగా మనుస్మృతిని మట్టిలో పాతరేసి, రాజ్యాంగాన్ని రక్షించుకుందామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నిలికొండ కిషోర్, కమిటీ సభ్యులు కోట కృష్ణ, మైనార్టీ నాయకులు అమనత్, జలీల్, డాకూరి ప్రకాష్, నిలికొండ శివ పాల్గొన్నారు.

కాలువ పనులు త్వరగా పూర్తిచేసి నీరందిస్తాం



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పిలాయిపల్లి కాలువలో గుర్రపుడెక్క ఆకును ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన సొంత నిధులతో తొలగించి సాగునీరు రైతులకు అందించే విధంగా కృషి చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేశం తెలిపారు. సోమవారం పిలాయిపల్లి కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ గుర్రపు డెక్క ఆకు ఉండడం వల్ల నీరు రాక త్రీవ ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ఆయన వెంట మల్లారెడ్డి, రైతులు ఆన్నారు.

భూ పంపిణీ నిషేదం ఎత్తేయాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



గత ప్రభుత్వాలు భువనగిరి మండలం భూ పంపిణీ నిషేధం పెట్టడంతో పేదల అందరికీ నష్టం జరుగుతుందని, భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి పేదలకు ఇల్లు ఇండ్ల సలాలు భూ పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ కోరారు. సోమవారం మండలంలోని మనుమాపురం గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. రేషన్ కార్డులు, అన్ని రకాల పింఛన్లు ఇవ్వాలని, కురుమ గూడెం నుండి మన్నేవారు పంపు పోయే బీటీ రోడ్డుగా వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం హనుమాపురం గ్రామ శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య శాఖ సహాయ కార్యదర్శి బండి శీను, పార్టీ సీనియర్ నాయకుడు రాగాల రాజేశ్వర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దయ్యాల మల్లేశం, తోటకూరి గణేష్, కుసుమ మధు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయాంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి భవన్ లో ఆ సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల గాక విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు సకాలంలో విడుదల చేయక నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థి జీవితాలతో ఆటలు ఆడిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తిగా విద్యారంగాన్ని విస్మరించిందన్నారు. పేద విద్యార్థులు చదువుకోవడానికి ఒక వరంగా స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఉన్నదన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సన్మానం



నవతెలంగాణ-రాజాపేట

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సోమవారం ఆలేరు బార్ అసోసియేషన్ సభ్యులు సత్కరించారు.న్యాయవాదుల సంక్షేమానికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది పెంట రమేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

సాయి విద్యా మందిర్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ బంగారిగడ్డ సాయి విద్యా మందిర్ స్కూల్లో 2002- 2003 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు.మొదటగా పూర్వ విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపల్ బి ఎస్ ఎన్ మూర్తి సార్ కు ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.పూర్వ విద్యార్థులు గత జ్ఞాపకాల ను నెమరు వేసుకొని గురువులతో మాట ముచ్చట కార్యక్రమం నిర్వహించారు.ఉదయం నుంచి సాయం త్రం వరకు ఆటపాటలతో పూర్వ విద్యార్థులు ఆత్మీ య సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మల్లారెడ్డి సార్,శ్రీనివాస్, రాజు,పి.యస్ చారీ, నాగార్జున, యాదగిరి, బిక్షపతి, వినోద, శ్రీదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

భువనగిరిరూరల్ : మండలంలోని అనంతారం గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనంతారం లో 1990-91 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. సుమారు 32 సంవత్సరాల తర్వాత ఒకే చోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమం తెలుసుకుంటూ ఆనందంగా ఉదయం నుండి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు గడ్డం నరసింహారెడ్డి, పి. మల్లేశం, సలీం, రఘునందన్, నర్సింగ్ రావు అదే విధంగా విద్యార్థులు విట్టల్ నాగరాజు , టి.బాల్ లింగం, కే .అశోక్, అంజద్, సాయిలు, కే పద్మజరాణి పాల్గొన్నారు.



భువనగిరిరూరల్

విద్య, వైద్య రంగంలో క్రైస్తవుల సేవలు మరువలేనివి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్టరూరల్

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

భారతదేశంలో విద్య, వైద్య రంగంలో క్రైస్తవుల సేవలు మరువలేనివి అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని గెత్సేమనే ప్రార్థన మందిరంలో సోమవారం, క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభువు దీవెనలు రాష్ట్ర ప్రజలందరి మీద ఉండాలని వేడుకున్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో విరజిల్లాలని కోరుకున్నారు. భారత దేశంలో క్రైస్తవులు ఎనలేని సేవలు అందించారని అన్నారు. సమాజ సేవ, మనుషులపై కరుణ క్రీస్తు సందేశాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, మండల నాయకులు బండి అశోక్, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు బంధారపు బిక్షపతి గౌడ్, పట్టణ సెక్రటరీ జనరల్ ఆకుల గణేష్ యాదవ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బూడిద మధు, రామచందర్, గుండ్లపల్లి భరత్ గౌడ్, బుగ్గ ఆంజనేయులు, కౌన్సిలర్ మల్లేష్ యాదవ్, సలీం, బూడిద శ్రీను, బూడిద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట మండలం బహు పేట చర్చి సోమవారం, క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వారందరికీ పాస్టర్ విజయ్ కుమార్ బాహుపేట ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌బీసీ సెల్ మండల అధ్యక్షులు కౌడే మహేందర్, పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, బహుపేట సర్పంచ్ పద్మా నరసయ్య, కుమారుడు క్రాంతి కుమార్, కుండే శ్రీకాంత్, కుండే శ్రావణ్, ఆరే శ్రీను గౌడ్, గీసే సుధాకర్, కుండే రాజు, మోటి నాగరాజు, వేముల తేజ, ఆరే రంజిత్, ఆరె రాజు గౌడ్, చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. సందర్భంగా సోమవారం నాడు మండల కేంద్రంలో గల ఆయా చర్చలలో ప్రార్థనలు నిర్వహించి క్రీస్తు జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ ఆయా చర్చలలో క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ స్థానిక ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, నాయకులు పంజాల పెంటయ్య గౌడ్, బెండ ప్రవీణ్, పంజల సురేష్ గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్

భువనగిరి : ప్రేమ, కరుణ, క్షమా గుణాలను తన జీవిత సందేశంగా మానవాళికి సేవలు అందించిన ఏసుక్రీస్తు జీవితం ఆదర్శనీయమని ఫాదర్ హైజాక్ అబ్రహం, సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్ లు అన్నారు.



భువనగిరి

సోమవారం వంగపల్లి గాస్పుల్ చర్చి లో ఏసుక్రీస్తు జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి అభిమానులను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ గాస్పల్ చర్చి బాధ్యులు ఇంజ పద్మ స్టీఫెన్ ,ఇంజ సోని, ఫాదర్ వద్దిగళ్ళ దాసు, ఏసు క్రీస్తు అభిమానులు ఫౌల్, ప్రేమ్, విజయ, సునంద, డానియల్, సాల్మన్, డి. నర్సింహ, జే. అయిలయ్య, ఎం.ఉపేందర్ పాల్గొన్నారు.

కట్కూర్ లో గల సినాయ్ చర్చి లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.సినాయ్ చర్చి ప్రధానకాపరులు దైవజనులు రెవరెండ్ పిన్నింటి స్వామిదాస్ క్రిస్మస్ సందేశం అందించి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పేదలకు దుస్తులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ పిన్నింటి ఎస్తేర్ రాణి ,పాస్టర్ సరోజనా రెడ్డి, శాడగొండ ఇమ్మానుయేల్ రెడ్డి ,గోడిశల సుమ, గడిపె ఆశీర్వాదం, గొర్రె వికాస్ ,డార్విన్ ,గడిపె ప్రమోద్ ,గడిపె ప్రవీణ్ ,శ్రవణ్ పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : మండలంలోని వెల్దేవి గ్రామంలో ప్రేయర్ పవర్ చర్చిలో క్రిస్టియన్లకు అత్యంత పవిత్రమైన క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేసి , కేకు కట్ చేసి ఒకరికొకరు తినిపిస్తూ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చి గురువులు పిల్లి శ్రీకళ సుందర్ లు మాట్లాడుతూ : ప్రతి ఒక్కరూ క్రిస్మస్ ను భక్తిశ్రద్ధలతో చాలా సంతోషంగా జరుపుకోవాలని అన్నారు . అదేవిధంగా చౌల్లరామారం గ్రామంలో ప్రయార్ పవర్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బ్రదర్ సుధీర్ ,సిస్టర్ మౌనిక కులమతాలకు అతీతంగా పేద ప్రజలకు బట్టలు అందజేశారు. ఈకార్యక్రమంలో బొడ వెంకటయ్య, బట్ట వెంకటయ్య , యాదయ్య , పిల్లి గంగయ్య , విజ్జేన్ ,నర్సిమ్మకరుణ ,సుజాత తదితరులు పాల్గొన్నారు .



చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్‌రూరల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో లివింగ్ గాడ్ చర్చిలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు సోమవారం నిర్వహించారు.ప్రత్యేక పూజలు నిర్వహించి,ఏసుక్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరూ పై ఉండాలని వెన్ రెడ్డి రాజు వేడుకున్నారు. అనంతరం క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు బట్టల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.దేవేందర్ 14,7,8 వార్డు కౌన్సిలర్లు సందగల్ల విజయసతీష్ గౌడ్,కొయ్యడ సైదులు గౌడ్ ,కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి,చర్చి ఫాదర్ లింగాచా రి,పోలోజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : క్రిస్మస్ పండగ వేడుకలు పురస్కరించుకొని ఆలేరు పట్టణ మరియు మండలంలోని పలు గ్రామాలలోచర్చిలలో ఘనంగా ప్రార్థన నిర్వహించారు. ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య తో గుండ్లగూడెం చర్చి లో పాస్టర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, జనగాం ఉపేందర్ రెడ్డి, ఎమ్మెస్ విజయ్ కుమార్ ,జాషువా, అదృష్టరావు, ఎజాజ్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే సునీత

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని అబిడ్స్ లోని సెంటేనరీ మెథడిస్ట్ ఇంగ్లీష్ చర్చ్ లో నిజామాబాద్ ఎమ్మెల్సీ కవితతో, ఆలేరు మాజీ ఎమ్మెల్యే వీడు చింతా మహేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్





కమ్యూనిస్టు పార్టీలు ఏకం కావాలి

ఎల్బీఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర కన్వీనర్ బడే అజయ్ కుమార్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

కమ్యూనిస్టు పార్టీలు ఏకం కావాలని ఎల్బీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బడే అజయ్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో 3వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మను ధర్మ శాస్త్ర ప్రతులను దహనం చేసినట్లు తెలిపారు. కుల నిర్మూలన కోసం పనిచేసే అంబేద్కర్ వాదులను కలుపుకొని పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కర్నె సురేందర్,కందుల ఆంజనేయులు,వడ్డేపల్లి యాదగిరి ,రాష్ట్ర కమిటీ సభ్యులు సీమ లింగస్వామి,వంగూరి శ్రీనివాస్, బడుగునరసింహ,పుడుత శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన ముఖ్యమంత్రి, ఏ రేవంత్ రెడ్డి నిరుద్యోగుల కోసం ఉద్యోగాల భర్తీ చేసే ప్రక్రియలో భాగంగా నోటిఫికేషన్ విడుదల చేయాలని సీపీఐ(ఎం) పట్టణ నాయకులు మంగ అరవింద్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడారు. నిరుద్యోగులను గత ప్రభుత్వం మోసం చేసిందని, వారి జీవితాలతో ఆటలాడుకుందని , ఉజ్వల భవిష్యత్తును నీరుగార్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెప్పిన విధంగా నోటిఫికేషన్ విడుదల చేసి అన్ని శాఖలలో ఖాళీలు భర్తీ చేయాలన్నారు.

బస్వాపురంలో మహా పడిపూజ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని బస్వాపురం గ్రామంలో మహా పడిపూజ నిర్వహించగా, ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై , ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా భువనగిరిలోని మన్నా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ , మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు ఎలిమిటి కృష్ణ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లంల జంగయ్య యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు పకీరు కొండల్ రెడ్డి, ఉడుత సత్యనారయణ, మచ్చ నర్సింహా గౌడ్, జిన్నా నర్సింహా, రావుల నందు పాల్గొన్నారు..

గుర్తుతెలియని మృత దేహం లభ్యం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన సోమవారం భువనగిరి - పగిడిపల్లి, భువనగిరి రైల్వే స్టేషన్ ల మధ్య లో కిలోమీటర్ నెంబర్ 238/32-34 ల వద్ద దిగువ లైన్ రైలు పట్టాలపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని మగ వ్యక్తి (55) రైలు లో నుండి కింద పడి మరణించినాడు. అతని ఒంటి పై తెలుపు రంగు ఫూల్ చొక్కా, బూడిద రంగు పాయింట్ కలదు. లైట్ పింక్ కట్ డ్రాయర్ , మెడలో నల్లుపు రంగు దారం దరించి ఉన్నాడు. కుడిచేతిపై జి.వేణు అని పచ్చ బొట్టు ఉంది. ఎడమ చేతి పై ఓం ఉంది. ఆచూకీ కోసం భువనగిరి ప్రభుత్వాస్పత్రిని సంప్రదించాలి. వివరాల తెలిసిన వారు హెడ్‌కానిస్టేబుల్ జె.కృష్ణ రావు మొబైల్ నెంబర్ 9848222169డ% 8712568454 లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

వాజ్‌పేయి జయంతి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో మాజీ ప్రధాని వాజ్‌పెయి 99వ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడు తూ వాజ్‌పెయి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ చౌటుప్పల్ మున్సిపా లిటీ అధ్యక్షులు ఊడుగు వెంకటేష్ గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిదాసోజు బిక్షమాచారి చౌటుప్పల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, కాసుల వెంకటేశం, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గోసిక పురుషోత్తం, వనం ధనంజయ, కిసాన్ మోర్చా అధ్యక్షులు బండారు మహేందర్ రెడ్డి,నల్ల అంజయ్య, కట్ట కృష్ణ, మహేశ్వర్ రెడ్డి, దుర్గయ్య బాలరాజు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్ : చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో నాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పెయి జన్మదిన వేడుకలు సోమవారం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల కమిటీ అధ్యక్షులు రిక్కల సుధాకర్ రెడ్డి శక్తి కేంద్రాల ఇన్చార్జి పాలకూర్ల జంగయ్యగౌడ్,సర్పంచ్ బాతరాజు సత్యం,ఎంపీటీసీ సభ్యులు బోయ ఇందిరసంజీవ, ఉప సర్పంచ్ బోయ లింగస్వామి,చినాకాని మల్లేష్, మిర్యాల రవి, బూతుల అధ్యక్షులు మార్గం వెంకటేష్, బండ శేఖర్, కడగంచి తిరుమలేష్, శ్యామల మహేష్, సింగిల్ విండో డైరెక్టర్లు బాతరాజు సాయిలు, సప్పిడి వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు అంతటి వేణు, నగేష్ నాగరాజు, శేఖర్ కీర్తన, నాగరాణి, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, సంజీవరెడ్డి, మల్లేశం, శ్రీనివాసరావు, సదానందం, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : భారత ప్రధాని వాజ్‌పెయి 99 జయంతి పరచుకుని స్థానిక పచ్చల కట్ట సోమేశ్వరన్ వద్ద నిరుపేదలకు భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పి వి శ్యామ్ సుందర్ రావు దుప్పట్లు పంపిణీ చేశారు. వాజ్‌పెయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్ , పాశం భాస్కర్ , నార్ల నర్సింగ్ రావు , మాయ దశరథ , చందా మహేందర్ గుప్త , దాసరి మల్లేశం , కౌన్సిలర్ రత్నపురం బలరామ్ , జనగాం కవిత నర్సింహ చారీ, పడమటి జగన్ మోహన్ రెడ్డి , వట్టేపల్లీ శ్రీనివాస్ , సూర్వి శ్రీనివాస్ , లక్ష్మణ, సంతోష్, పాల్గొన్నారు.



ఆలేరుటౌన్

ఆలేరుటౌన్ : మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పెయి జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పటల్ వద్ద రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం జిల్లా బిజెపి కమిటీ సభ్యులు పసుపునురి వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, బడుగు జానకి తోట మల్లయ్య ,కటకం రాజు, కే నందం ,పత్తి రాములు, కళ్లెం రాజు, కటకం వెంకటేష్ ,సుజన్, మక్బుద్ తదితరులు పాల్గొన్నారు.

పద్మవిభూషణ్, భారత రత్న, భారత మాజీ ప్రధాని వాజ్ పేయి జయంతి సందర్భంగా ఆలేరు పట్టణంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్,ప్రధానకార్యదర్శులు పులిపలుపుల మహేష్, కటకం రాజు ,సముద్రాల శ్రీనివాస్, పసుపు నూరి వీరేషం, కళ్లెం రాజు, పత్తి రాజ, పత్తి రాములు, తోట మల్లయ్య పాలుగోన్నారు.

మంత్రిని కలిసిన యూటీఎఫ్ నాయకులు



నవతెలంగాణ-నల్గొండటౌన్

నల్లగొండ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచి మంత్రి పదవి చేపట్టి నల్లగొండకు వచ్చిన రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని సోమవారం జిల్లా కేంద్రంలో పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, జిల్లా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశంపాటు ఇతర జిల్లా సభ్యులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన 1వవార్డు కౌన్సిలర్ ఆలకుంట్ల రాజేశ్వరి మోహన్ బాబు సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన కౌన్సిలర్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ , కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మనుస్మృతితోనే దేశంలో అసమానతలు

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ప్రపంచంలో ఎక్కడా లేనంతగా భారత దేశంలో సామాజిక అసమానతలను సృష్టించి, వివక్షతలకు కారణమైనది మనుధర్మ శాస్త్రమేనని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున ఆశాస్త్రీయమైన మనుస్మృతిపై మండిపడ్డారు. ఈ దేశ బహుజన సామాజిక వాదులంతా మనువాదాన్ని ఈ దేశ మట్టిలోనే పాతరేయాలని పిలుపునిస్తూ 1927 డిసెంబర్ 25న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మను ధర్మ శాస్త్రాన్ని మహారాష్ట్రలోని రాయగడ్ జిల్లాలో వేలాది మంది దళిత బహుజనలతో కలిసి దహనంచేశారు. అదే సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సామాజిక ప్రజా సంఘాల(కెవిపిఎస్, తెలంగాణ విద్యావంతుల వేదిక, ఎంఎస్పీ,తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం, ప్రగతిశీల యువజన సంఘం, మాల మహనాడు)ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్రానికి సంబంధించిన ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు మాట్లాడారు. భారతదేశంలో మెజార్టీ ప్రజలకు సహజ సిద్ధమైన ప్రకృతి వనరులను దూరం చేయడానికి దుర్మార్గమైన కర్మ సిద్ధాంతాన్ని నమ్మించడానికి ప్రపంచంలో మరెక్కడలేని విధంగా ఈ దుర్మార్గపు సిద్ధాంతం మన దేశంలో బ్రాహ్మణీయ మనువాద శక్తులు అమలు చేస్తున్నాయన్నారు. చదువు, భూమి, ఆభరణాలు, ఆయుధాలు, అధికారాలు, అన్ని కొద్దీ మంది చేతుల్లో ఉంచుతుంది మనుస్మృతే అని ఆరోపించారు. మెజార్టీ ప్రజలు నిషేధించిన మనుస్మృతి భావాలను తుదముట్టించకపోతే ఈ దేశ ప్రజలు వేల ఏండ్లుగా అనుభవిస్తున్న అన్ని రకాల వివక్షతలు అసమానతలు దోపిడీ వంశపారంపర్యంగా కొనసాగి కొందరు కోటీశ్వర్లుగా, కోట్లాది మంది బికార్లుగా శాశ్వతంగా నిలబెడే ప్రమాదం ఉందని ఆవేదన చెందారు. కాలక్రమంలో రూపాలలో తేడా వుండవచ్చు కాని సారంలో తేడా లేదా బ్రాహ్మణ ఆధిపత్యాన్ని కాపాడటానికి, దోపిడివ్యవస్థ రక్షణకై పుట్టిందే మనువాదం అన్నారు. ఈ కార్యక్రమంలో



నల్లగొండ కలెక్టరేట్..



చిట్యాల టౌన్‌లో..

సీపీఐ(ఎం) నాయకులు పుచ్చకాయల నర్సిరెడ్డి, మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు బకారం శ్రీనివాస్, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరి సాగర్,తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య, డివైఎఫ్ఐ నాయకులు కోట్ల ఆశోక్ రెడ్డి, తెలంగాణ మాల మహనాడు రాష్ట్ర అధికార ప్రతినిధి గోలి సైదులు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శులు గాదె నరసింహ, సిఐటియు జిల్లా సహయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

చిట్యాలటౌన్:

సమాజంలో కుల వ్యవస్థను పెంచి పోషించే మను ధర్మ శాస్త్రమును యువత దగ్ధం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యల మండల కేంద్రంలో సోమవారం నాడు కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్ర ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ హయాంలో దేశంలో కులాల మధ్య అంతర్యాయాలు ఏర్పడి కుల వివక్షత పెరిగి మహిళలపై దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు మనుధర్మ శాస్త్రం వల్లనే భారత దేశంలో వేల సంవత్సరాలుగా సాటి మనిషిని మనిషిగా చూడని సమాజం ఏర్పడిందని సమసమాజ స్థాపనకు యువత నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గుడిసె లక్ష్మీనారాయణ, సీఐటీయూ నాయకులు ఏళ్ల మారయ్య, సిలివేరు యాదయ్య, కాంగ్రెస్ నాయకులు బోడ శ్రీను,గంగారపు గణేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట లింగయ్య, స్వామి, బిక్షం,కూనూరు శంకర్, నాగిళ్ళ నరేష్, నర్సింహా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో..

మనుషుల మధ్య ద్వేషాన్ని నింపి అనైక్యతను సృష్టించిన మనుస్మృతిని భావాలను ప్రతిఘటించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు పిలుపునిచ్చారు. సోమవారం మిర్యాలగూడ పట్టణం లోని ఈదులగుడెం సెంటర్లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో మనుస్మృతి దహన దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమానవీయ మనుస్మృతి గ్రంథాన్ని దహనం చేసి రెముడాల పరుశురాములు మాట్లాడుతూప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారత దేశంలో సామాజిక అసమానతలను సృష్టించి, వివక్షతలకు మను అధర్మ శాస్త్రమే మూలమన్నారు. మనుధర్మశాస్త్రం భారతీయ సమాజాన్ని గతంలోను,ఇప్పుడు విస్తృతంగా ప్రభావితం చేస్తుందన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనన్న భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మనుస్మృతిని ఈ దేశంలో తిరిగి ప్రవేశపెట్టడానికి బిజెపి, ఆర్ఎస్ఎస్ లు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాయని, మనువాద భావజాలాన్ని మట్టిలో పాతరేసి రాజ్యాంగాన్ని ఎత్తిపట్టడానికి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాజ్యాంగ రక్షకులంతా ఏకమై బిజెపి మనువాద విధానాలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు బొల్లంపల్లి పాపారావు, కెవిపిఎస్ సీనియర్ నాయకులు దున్న అచ్చాలు, అలవాల నరసింహ, ఎర్రబెల్లి సందీప్, ఎర్రబెల్లి రాములు, కత్తుల నరసింహ, పోలేపల్లి మహేష్, సురేష్ మోసాల సిద్దు, ఎర్రబెల్లి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : కేవీపీఎస్ ఆధ్వర్యంలో మనుస్మృతి



మిర్యాలగూడలో..

పత్రాలను సోమవారం నకిరేకల్ మెయిన్ సెంటర్ లో దహనం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు వంటిపాక కృష్ణ మాట్లాడుతూ సమాజంలో అసమానతలను పెంచి పోషించే మనుధర్మ శాస్త్రాన్ని రద్దు చేయాలన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వంటిపాక వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ ప్రతినిధులు ఏర్పుల రాజేశ్వర్, ఒంటెపాక నాగార్జున, మధు, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రోజురోజుకి కమ్మేస్తున్న పొగమంచు



నవతెలంగాణ-పెద్దవూర

రాష్ట్రంలో పొగ మంచు కురవడం స్టార్ట్ అయింది. దట్టమైన పొగ మంచు కప్పేస్తుండడంతో జిల్లాలోని చాలా చోట్ల సాయంత్రం నుండి ఉదయం 7 గంటల వరకు ఇంట్లో నుండి బయటికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతినిత్యం ఉదయం వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి పాడి పశువుల నుండి పాలు పితికే వారి పరిస్థితి మాత్రం చెప్పనక్కరలేదు. పక్కిళ్లు కూడా కనిపించని విధంగా పొగమంచు గ్రామాలను కమ్మేసింది. ఉదయం పూట రోడ్లపై ప్రయాణించే ప్రయాణికుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. పగలే వాహనాల లైట్లు వేసుకుని నడిపించేంతగా గ్రామాల్లో మంచు కమ్మేస్తుంది. అత్యవసరమైతే తప్ప ఇంట్లో నుండి బయటకు వెళ్లకపోవడం మంచిదని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో కురుస్తున్న పొగ మంచు వల్ల బయటకి వెళితే మనుషులు అనారోగ్యాన్ని గురయ్యే అవకాశాలు లేకపోలేదు. అంత గాక గుంటూరు, నాగార్జున సాగర్ హైదరాబాద్ జాతీయ రహదారి పూర్తిగా పొగమంచు కమ్ముకొని వాహనాలు లైట్లు వేసుకొని నిదానంగా వాళ్ళాల్సిన పరిస్థితి ఉంది. ముఖ్యంగా కాలినడకన వెళుతున్న వరికి వాహనాలు కనిపించక భయంతో వెళ్ళాల్సిన పరిస్థితి ఉంది.

అనువైన స్థలంలోనే బస్టాండ్ నిర్మించాలి



నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం అనువైన స్థలంలోనే నిర్మించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాంపల్లి మండల కేంద్రంలో నాగులమ్మ చెరువు ఇప్పటికే కొంత కబ్జాకు గురై మరికొంత డంపింగ్ యార్డుగా మారిందని చెత్తాచెదారంతో పేరుకుపోయి ఒకప్పటి చెరువు రూపురేఖలు మారిపోయాయని అన్నారు. 476 సర్వే నెంబర్ లో నాగులమ్మ చెరువు మొత్తం 96 ఎకరాల 32 గుంటలు ఉండగా ఇప్పటి వరకు సగం కబ్జాలకి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు నాంపల్లి రెవిన్యూ డివిజన్, డిగ్రీ కళాశాల, బస్టాండు నిర్మించాలని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘాలు అఖిలపక్ష నాయకులు నిరాహార దీక్షలు చేస్తున్న సందర్భంగా అప్పుడు ఉన్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బస్టాండ్ నిర్మాణానికి ఈ నాగులమ్మ చెరువులో ప్రధాన రోడ్డు ప్రక్కన శంకుస్థాపన చేశారు. ఇరిగేషన్ శాఖ అనుమతులు లేకుండా చెరువులో నిర్మాణం చేపట్టారని అట్టి నిర్మాణాలు ఆపాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో బస్టాండు నిర్మాణ పనులు ఆగిపోవడం జరిగింది. ఇప్పటికైనా గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని చెయ్యకుండా ఇప్పటి ప్రభుత్వం ఖచ్చితంగా అందరికీ అనువైన స్థలంలో బస్టాండు నిర్మాణం చేపట్టి ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలులో, ఆచరణలో పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, రామకృష్ణ, సైదులు, పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని లావుడితండ ప్రాథమిక పాఠశాలలో 40 ఏండ్లుగా అటెండర్‌గా పనిచేస్తు పానగోతు బిచ్చ నాయక్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న లావుడితండ ఉద్యోగుల సంఘం లావుడి జగన్నా బిచ్చనాయక్ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇస్తూ, లావుడితండ ఉద్యోగుల సంఘం తరుపున రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి, సభ్యులు కోట, గోవిందు, బాగ్యాలక్ష్మి, సరోజ, రాజు, హరి, భూపతి, మధు, జానకిరామ్, వెంకట్రామ్, వీర ఉన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని వెలిమినేడు జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన 1990 -91 వ సంవత్సరములో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బొంతల ఉపేందర్ రెడ్డి, అంతటి వెంకటేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి ,గోపి కిరణ్ ,సత్తయ్య ,చంద్రమోహన్ ,శ్రీలత ,అపర్ణ, మాధవి ,సువర్ణ ,అండాలు ,రామానందిని తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో సర్వమతాలకు సమాన గౌరవం

- త్యాగం, మానవత్వం కలబోతే ఏసుక్రీస్తు
- రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

సమానత్వం నిండిన సంక్షేమ రాజ్యమే ఇందిరమ్మ రాజ్యం. ఇందిరమ్మ రాజ్యంలో సర్వ మతాలకు సమాన గౌరవం.త్యాగం, మానవత్వం కలబోతే యేసుక్రీస్తు అని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖామాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రపంచంలో నిజం కోసం, ప్రజలకోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధపడ్డ త్యాగమూర్తి యేసు క్రీస్తు అని అయన కొని ఆడారు. ఇవ్వాలా క్రిస్మస్ సందర్భంగా నల్గొండ పట్టణంలోని సెంటినరీ సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్ట్ చర్చి, క్లాక్ టవర్ సెంటర్లో గల బాప్టిస్ట్ చర్చి, సీబీసీ చర్చ్ అదేవిధంగా లిటిల్ ఫ్లవర్ ఇన్నోవేటివ్ స్కూల్‌లో జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో కలిసి ఆయన క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ 27 సంవత్సరాలుగా నగరంలోని చర్చిలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, తనపై ప్రేమతో ఆదరించిన క్రైస్తవ బంధువులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. క్రిస్టియన్ల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ప్రార్థనలు చేసిన అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్‌తో పాటు 2024 రాబోయే నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు ఆశీస్సులతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. చర్చి పునరుద్ధరణలో భాగంగా ఉన్న సమస్యలను జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడినందున సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ఉంచుతామని ఆయన అన్నారు. ఇప్పటికే ఆరు గ్యారంటీల అమలు పథకాన్ని అమలుపరచడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ పౌర సేవలలో భాగంగా ప్రజా పరిపాలన అందిస్తామని ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ పాలన చేరువ చేయడానికి ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇంచార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ పాటిల్ కేశవ్ పాటిల్, ఎస్పీ అపూర్వరావు, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి స్పీకర్ పందు ప్రేమ్ కుమార్, పాస్టర్ సతీష్ చంద్రదాస్, ప్రెసిడెంట్ సి.ఎస్ క్రిస్టఫర్, చర్చ్ ప్రతినిధులు అప్సాలుమ్, కృపానందం, ఆనంద్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరిలో క్రైస్తవ మతపెద్దలు మంత్రికి ఆశీర్వచనాలు అందచేశారు.

8 నెలల్లో గెస్ట్ హౌస్‌ను పూర్తి చేయాలి..

అనంతరం క్లాక్ టవర్ సెంటర్లో నిర్మాణంలో ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస పనులను రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 6 కోట్ల 25 లక్షల రూపాయల తో నిర్మితమవుతున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను వివిపి గెస్ట్ హౌస్ గా తీర్చిదిద్దాలని ఇంజనీర్లను ఆదేశించారు. అంతేగాక ఎంట్రెన్స్ గేట్ పెద్దగా ఉండేటట్లు చూడాలని ఆయన తెలిపారు. గెస్ట్ హౌస్ నిర్మాణం ఎనిమిది నెలలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు.

శాంతి సహనానికి ప్రతీక క్రిస్మస్

- ఎమ్మెల్యే నెనావత్ బాలునాయక్

నవతెలంగాణ-దేవరకొండ

శాంతి సహనాలకు ప్రతిక క్రిస్మస్ పండగ అని ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలో ఎంబి జాయిన్ చర్చ్ లో జరిగిన ప్రార్థనలో పాల్గొని నియోజకవర్గ ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, దేవరకొండ ఎంపీపీ జానీ యాదవ్, పిసిసి సభ్యులు జాల నర్సింహారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ముక్క మల్ల వెంకటయ్య గౌడ్, సిరందాసు కృష్ణయ్య, విద్యుత్ ఏ ఈ చందు నాయక్మా, మాజీ



దేవరకొండలో..

సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, పొన్నబోయిన సైదులు,మాజీ కౌన్సిలర్ అమర్, కరుణాకర్ వివిఆర్, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్:

క్రిస్మస్ వేడుకలను మండలంలోని హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ కేక్ కట్ చేసి క్రైస్తవులకు పంపిణీ చేశారు. ఆటపాటలు, సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం 3వేల మంది క్రైస్తవులకు, పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రమాబాయి, డేవిడ్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: నాగార్జున సాగర్ నియోజకవర్గం క్రైస్తవ సోదర, సోదరీ మణులకు నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా ప్రేమాభావం, సేవాతత్పరతను క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినమై క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని,క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అన్నారు. క్రిస్మస్ పండుగ వేళ అందరికీ శుభం కలగాలని ఏసు ప్రభును ప్రత్యేకంగా ప్రార్థించారు. క్రీస్తు దీవెనలు అందరికీ చేకురాలని.. ప్రతిఒక్కరూ ఆనందంగా జీవించాలని ఆ ప్రభువును వేడుకున్నారు.

శుభాకాంక్షలు తెలిపిన బుసిరెడ్డి పౌండేషన్ చైర్మెన్

నాగార్జున సాగర్ నియోజకవర్గం ప్రజలకు బుసిరెడ్డి పౌండేషన్ ఛైర్మెన్, శ్రీ వైష్ణవి కన్ స్ట్రక్షన్స్ అధినేత పాండురంగారెడ్డి సోమవారం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రేమ, కరుణ,సేవలతో కూడిన శాంతియుత జీవన మార్గాన్ని ప్రపంచానికి అందించిన ఏసుక్రీస్తు అని అన్నారు. క్రైస్తవ



మిర్యాలగూడ రూరల్‌లో..

సోదరులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

నాగార్జునసాగర్: క్రిస్మస్ అంటే ప్రేమ, ఓర్పు, సహనానికి ప్రతీకని నందికొండ మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ నాగ శిరీష మోహన్ నాయక్ అన్నారు. సోమవారం కౌన్సిలర్ నాగ శిరీష మోహన్ నాయక్ ఆధ్వర్యంలో వారి గృహంనందు జరిగిన ఈ కార్యక్రమానికి సెయింట్ జోసెఫ్ పాఠాశాల కరస్పాండెంట్ అన్నమ్మ, సిస్టర్ క్లారా ముఖ్య అతిథిగా విచ్చేసి కేకుకట్ చేసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క మానవుడు ఓర్పుతో సహనాన్ని పాటిస్తూ ప్రేమ బావాన్ని కలిగి ఉండి సమాజ సుఖసంతోషాలకు బాసటగా నిలువాలని ఉద్బోదించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవరత్న కుమారి, మరియమ్మ, వేదమని, అరుణ్ కుమార్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్: క్రిస్టమస్ పండుగ సందర్భంగా చిట్యాలలో సోమవారం క్రైస్తవ సోదరులకు సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి వెళ్లి చర్చి ప్రార్ధనల అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీయోను నగర్ చర్చి పాస్టర్ రేచల్, రాజేంద్ర ప్రసాద్, పోకల గాబ్రియేల్, యేసులతోపాటు సిపిఎం నాయకులు ఐతరాజు యాదయ్య, ఏళ్ల మారయ్య, పెర్కా శంకరయ్య, సీఐటీయూ నాయకులు గోధుమగడ్డ మల్లారెడ్డి,



నార్కట్‌పల్లిలో..



నాగార్జునసాగర్‌లో..

వివిధ ప్రజా సంఘాల నాయకులు బోడ శ్రీను, మహేష్ పాల్గొన్నారు.

అలాగే చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో కవనెంట్ చర్చిలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య మరియు చర్చి ఫాదర్ సామెల్, పందిరి రాజు, శ్రీను, సాంబయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: యేసు ప్రభువు బోధనలు శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనం, ఎప్పటికి ప్రతి ఒక్కరు అనుసరణీయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.నార్కట్‌పల్లి మండల కేంద్రంలో సోమవారం జరిగిన కిస్మస్ వేడుకలో పాల్గొని కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జూలియన్ ఫాదర్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా



చిట్యాలటౌన్‌లో..

ఫౌండేషన్ సౌజన్యంతో , గ్రామ పంచాయతీ సిబ్బందికి దుప్పట్లలను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్రములో సెక్యులర్ ప్రభుత్వం ఏర్పడిందని, మతసామరస్యాన్ని కాపాడుకుంటూ, పరిపాలన పారదర్శకంగా, ప్రజాస్వామికంగా సాగుతుందని అన్నారు. క్రిస్టియన్ సోదరులు సంతోషముతో, ఆనందోత్సహాలతో క్రిస్మస్ ను జరుపుకోవాలని, క్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధికై అందరు పాటుపడాలని అన్నారు. క్రీస్తు బోధనలు ఆచరనీయమని క్రీస్తు మార్గము అనుసరణీయం అని అన్నారు. ఈ కార్యక్రమం లో



నకిరేకల్‌లో..

ఫాదర్ జయరా జ్, సర్పంచ్ స్రవంతి మాజీ సర్పంచ్లు, దూదిమట్ల సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, సట్టూ సత్తయ్య, భరత్, దోస పాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్: మండలంలోని గోరింకలపల్లి చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని మాట్లాడారు. యేసు ప్రభువు బోధనలు శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనం, ఎప్పటికి అనుసరణీయమని అన్నారు. రాష్ట్రములో సెక్యులర్ ప్రభుత్వం ఏర్పడిందని, మతసామరస్యాన్ని కాపాడుకుంటూ, పరిపాలన పారదర్శకంగా, ప్రజాస్వామికంగా సాగుతుందని అన్నారు. క్రిస్టియన్ సోదరులు సంతోషముతో, ఆనందోత్సహాలతో క్రిస్మస్ ను జరుపుకోవాలని,



మర్రిగూడలో..

క్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధికై అందరు పాటుపడాలని అన్నారు. క్రీస్తు బోధనలు ఆచరనీయమని క్రీస్తు మార్గము అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: మర్రిగూడ మండలం నర్సింహపురం గ్రామంలోని బెత్లహేం చర్చిలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా రొక్కం భాస్కర్ రెడ్డి, మెగావత్ చందు నాయక్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం చర్చిలో ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి,చర్చి ముందు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ప్రకాష్, కృపకర్,రఘు,యాదగిరి, సురేష్,నరసింహ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేతెపల్లి: ఏసుక్రీస్తు బోధనలు ఆదర్శనీయమని



కేతేపల్లిలో..

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం కేతపల్లి మండలంలోని కేతేపల్లి రాయపురం ఇనుపాముల భీమారం చర్చిలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెరుమల్ల శేఖర్ గ్రామ సర్పంచి జటంగి ముత్తమ్మ మాజీ జెడ్పిటిసి సభ్యుడు అసలు శౌరయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు జటంగి వెంకట నరసయ్య యాదవ్ గుత్తా మాధవరెడ్డి ముదిరెడ్డి కరుణాకర్ రెడ్డి బీరం జాన్ రెడ్డి మట్టి సాల్మన్ ఏ సోమయ్య ఏ వీరాచారి వెంకట్ గౌడ్ వివిధ గ్రామాల చర్చిల పాలకవర్గ సభ్యులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ రీజియన్

మంగళవారం | డిసెంబర్ 26, 2023 | www.navatelangana.com

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ- హుజూర్‌నగర్

పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ నీటిపారుదల మరియు సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాల ఉత్తమ్ కమార్ రెడ్డిని ఆదివారం సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు నాయకులు గజ్జి ప్రభాకర్ కుక్కడపు రామ్మోహన్ రావు గేల్లీ అప్పారావు సింగిరి కొండశ్రీనివాస్ మట్టపల్లి వెంకటనారాయణ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మా శెట్టి అనంత రాములు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



నార్కట్ పల్లి కామినేని డెంటల్ కాలేజ్ కి చెందిన సెకండియర్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు సాయి తేజ, యశస్వి భువనగిరి నుండి నార్కట్పల్లి కి బైక్ పై వస్తుండగా చిట్యాల సమీపంలోని బాల నరసింహ స్వామి గుడి దగ్గరికి వచ్చేసరికి తిరుపతి నుండి ఆలేరు కు వెళుతున్న టీఎస్ 30 జె 8510 కియా కారు ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఎదురుగా వస్తున్న బైకును ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడినారు వీరిని చికిత్స నిమిత్తం నార్కట్పల్లి కామినేని ఆసుపత్రికి తరలించామని చిట్యాల పోలీసులు తెలియజేశారు.

28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలన

- నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజా ప్రతినిధులు కలెక్టర్‌లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, అధికారులతో అవగాహన సమావేశం
- హాజరుకానున్న రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఈనెల 28వ తేదీ నుండీ జనవరి 6 వరకు నిర్వహించనున్న ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణపై ఉమ్మడి నల్గొండ జిల్లా సన్నాహక సమావేశం నేడు మధ్యాహ్నం 2గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎంఎస్‌ఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్నారు. జిల్లా ఇంఛార్జి మంత్రి రాష్ట్ర వ్యవసాయ శాఖ, మార్కెటింగ్, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ సమావేశంలో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర శాసన మండలిచైర్మన్ గుత్తాసుఖేందర్ రెడ్డి, ఎంపిలు, ఎంఎల్సిలు, ఎంఎల్ఏలు, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల కలెక్టర్‌లు, ఎస్పిలు, అదనపు కలెక్టర్‌లు, జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, తహశీల్దార్‌లు, మున్సిపల్ కమిషనర్‌లు,



డివిజన్ స్థాయి అధికారులు పాల్గొంటారు. ఈ సమావేశం లో ప్రజా పాలన ఉద్దేశం పై మంత్రులు అవగాహన కలిగిస్తారు.

ఎనిమిది పని దినాలలో ప్రజా పాలన..

ప్రతి రోజు రెండు షిప్టులలో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరపనున్నారు. ప్రభుత్వ సెలవు దినాలను (డిసెంబర్ 31, జనవరి1) మినహాయించి డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

ప్రజా పాలన కార్యక్రమం..

గ్రామీణ ప్రాంతంలో ప్రతి గ్రామ పంచాయతీలో, పట్టణ ప్రాంతంలో ప్రతి మున్సిపల్ వార్డులో నిర్వహిస్తారు.

దరఖాస్తులు స్వీకరించే పథకాలు...

1.మహాలక్ష్మి పథకం
2.రైతు భరోసా పథకం
3.గృహ జ్యోతి పథకం
4. ఇందిరమ్మ ఇండ్లు పథకం
5. చేయూత పథకం

జిల్లాలో నేడు నిర్వహించనున్న ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజాపాలన సన్నాహక సమావేశ నిర్వహణ ఏర్పాట్ల నిర్వహణ పై ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ వెంక టే శ్వర్లు,డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి,పరిశ్రమల జియం.కోటేశ్వర రావు తదితరులు అధికారులతో చర్చించారు. నిర్వహించ నున్న సమావేశానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.జిల్లా అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించి ప్రజాపాలన నిర్వహణ,సన్నాహక సమావేశం పై సూచనలు చేశారు. నల్గొండ జిల్లాలో 31మండలలల్లో 844 జిపిల్లో 112 టీమ్ లు,8 మున్సిపాలిటీ ల,182 వార్డ్ లలో 39 టీమ్ లు,మొత్తం 151 టీమ్ లు జిల్లాలో ఏర్పాటు చేయనున్నారు.

నాణ్యమైన పనులు చేపట్టాలి

నవతెలంగాణ-చండూరు



రోడ్డు వెడల్పు, నిర్మాణంలో భాగంగా అభివృద్ధిపాటు, నాణ్యమైన పనులు చేపట్టాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో రోడ్డు వెడల్పు విషయంలో భూ సేకరణ చేశారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పేమెంట్ ఇచ్చిన తర్వాత టెండర్ పిలవాలనేది రూల్ అని అధికారులకు గుర్తు చేశారు.30 కోట్ల నిధులలో ఎంత పర్సంటేజ్ వర్క్ అయ్యిందని సంబంధిత కాంట్రాక్టర్,, అధికారులను అడిగారు. భూ సేకరణ ప్రొవిజన్ లేకుండానే పనిచేస్తారా, వితౌట్ ల్యాండ్ అక్విజేషన్,షార్ట్ కట్ మెథడ్ ద్వారా టెండర్ లని పిలిచారు, ఇలా చేస్తే సమస్యలు వస్తాయని,పనులు సరిగా కావన్నారు. ఎమ్మెల్యేలు,ప్రభుత్వాలు టెంపరరీ, మారుతూ ఉంటారు. కానీ అధికారులు స్థిరంగా ఇక్కడే ఉంటారు. మీకు తెలియదా సమస్యలు వస్తాయని అన్నారు. మెయిన్ కాంట్రాక్టర్ జవాబుదారిగా ఉండాలన్నారు. ఎన్నికల ముందు హడావిడిగా నాణ్యత లేకుండా సిమెంటు రోడ్లతో పాటు కొన్ని కాంట్రాక్టు పనులు చేశారని, క్వాలిటీ కంట్రోల్ అధికారులు పిలిపించి హడావుడిగా చేసిన పనుల్లో నాణ్యత చెక్ చేసిన అనంతరమే బిల్లులు ప్రాసెస్ చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలో చేసే ప్రతి పని నాణ్యతతో ఉండాలి అని,నాణ్యత లోపిస్తే పగలగొట్టి మళ్ళీ పగలగొట్టి పనులు చేపట్టాలన్నారు. నాణ్యత లేదని ప్రజల నుంచి ఆరోపణ వస్తే సహించేది లేదన్నారు.ప్రోగ్రెస్సివ్ లో ఉన్న ప్రతి పనిని ఆపదన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోడిగిరి బాబు, భీమనపల్లి శేఖర్, కావలి ఆంజనేయులు, విద శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కోదాడ నాట్యబృందానికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు

నవతెలంగాణ-కోదాడరూరల్



కూచిపూడి నృత్యంలో కోదాడ నాట్య గురువు తిరపతి స్వామి నాట్య బృందానికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించినట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు.గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ భారత్ ఆర్ట్ అకాడమీ ల ఆధ్వర్యం లో లార్జెస్ట్ కూచిపూడి డాన్స్ లెసన్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అచీవ్మెంట్ ప్రోగ్రామ్ ఆదివారం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీల్లో కోదాడ కు చెందిన నాట్యగురువు తిరుపతి స్వామి శిష్య బృందం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించింది. లండన్ కు చెందిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సీఈవో రిషికేష్ , తెలంగాణ ఆర్ట్ అండ్ కల్చర్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు ,ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ మినిస్టర్ సీతక్క చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. బృందం లో బాల నృత్య కళాకారిణులు అమృషలక్ష్మి, కుసుమ, లౌక్య, అక్షయ, సౌమ్య, మనోజ్ఞ, సాన్విక, యామిని, ఉమాశ్రావణి లు అద్భుత ప్రదర్శన ఇచ్చి ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా నాట్యాగురువు తిరుపతి స్వామీ ని ఆయన శిష్య బృందా న్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు గుడిపూడి శ్రీధర్ రేవతి, కిరణ్మయి , శైలజ లక్ష్మి నారాయణ , డాక్టర్ శిరీష , డాక్టర్ కరుణ్ కుమార్, రమేష్ మమతా, రాంబాబు సుహాసిని, శైలజ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని మొగిలిపాకకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మచ్చ అంజయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ముద్దసాని రాంచంద్రారెడ్డి రూ.5 వేలు, మాజీ ఎంపిటిసి పలుసం సతీష్ రూ.5 వేలు, మొగిలిపాక కాంగ్రెస్ పార్టీ తరఫున రూ.5 వేలు, అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు ముద్దసాని కిరణ్ రెడ్డిరూ. 5 వేలు అందజేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని వేములకొండకు చెందిన కాడిగళ్ళ నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందడం తో స్థానిక కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి స్థానిక శాసన సభ్యులు అందజేసిన రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పబ్బు ఎల్లయ్య,మామిడి వెంకట్ రెడ్డి, మామిడి సత్తి రెడ్డి, మొగిలిపాక రమేష్, శంకరయ్య, యాదగిరి, పాపయ్య, సిద్దయ్య, ఏర్పుల వెంకటేశం, ఎస్ కె రసూల్, యాదగిరి, గోపాల్ పాల్గొన్నారు.

అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-చివ్వేంల



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కచ్చితంగా అందిస్తామని తహసీల్దార్ రంగారావు అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పరిపాలన కార్యక్రమంలోఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఈనెల 28 నుండి జనవరి 6 వరకు ప్రజా పరిపాలన కు సంబంధించిన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలయ్యే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ప్రతిరోజు 2 షిఫ్టుల్లో నిర్వహిస్తామని తెలిపారు. ప్రజా పాలన కొరకు తహసిల్దార్, ఎంపీడీవో ,ఎంపీవో, మండల వ్యవసాయ అధికారి ,పౌర సరఫరాల అధికారి, పీహెచ్సీ వైద్యాధికారి ,మండల విద్యాశాఖ అధికారి, విద్యుత్ శాఖ ఏఈ, సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులు తో అధికార బృందాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన ప్రత్యేక అధికారుల బృందం ఆయా గ్రామాలలో పర్యటించే ముందు రోజు ఆ గ్రామపంచాయతీలలో దండోరా వేసి ప్రచారం చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. దరఖాస్తులు మహాలక్ష్మి రైతు భరోసా ,గృహజ్యోతి ,ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకానికి సంబంధించి దరఖాస్తులను ఆయా బృందానికి గ్రామాలలో పర్యటించేటప్పుడు ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మి , ఎం పి ఓ గోపి, ఏవో ఆశాకుమారి ,వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



శంకర్ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన చిట్టిమల్ల శంకర్ అనారోగ్యంతో మృతి చెందారు సోమవారం బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి నకిరేకంటి మొగులయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట పార్టీ నాయకులు మండల వెంకన్న, అనిత శ్రీనివాస రెడ్డి, గోపి, సైదులు, నాగయ్య, శివ, జనయ్య పాల్గొన్నారు.

మూల మలుపులున్నాయి... జాగ్రత్త

- పట్టించుకోని అధికారులు
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు

మండల కేంద్రం నుంచి ఆయా గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్డుపై పలుచోట్లు ఉన్న మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి.ఈ మలుపుల వద్ద వాహనదారులు ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిన ఎన్నో సంఘటనలు ఉన్నాయి. అయినా అధికారులు మూల మలుపుల వద్ద కనీస రక్షణ చర్యలు చేపట్టడం లేదు. నిర్లక్ష్యంతో అమాయకుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే దారులు మూలమలుపులతో ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. బొమ్మలరామారం మండల కేంద్రం నుండి నాగినేనిపల్లి వరకు,మర్యాల నుండి చీకటిమామిడి వరకు, కాజీపేట నుండి రంగాపురం వరకు ఈ మార్గం నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మూలమలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతూ ఉన్నా కనీసం ప్రమాదం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా తగుచర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. మూలమలుపుల వద్ద కంపచెట్లు విపరీతంగా ఉండడంతో పలు రహదారులు మూసుకుపోతున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికులు ఎన్నో మూలమూరుకులను దాటుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికితోడు ఆ దారిగుండా పెద్దవాహనాలు ఏవైనా ఎదురైతే రోడ్డు దిగేపరిస్థితి లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. మూలమలుపుల వద్ద నెమ్మదిగా వెళ్తే పర్వాలేదు కానీ కాస్త వేగంగా దూసుకొచ్చే వాహనాలను తప్పించుకోవడం కష్ట సాధ్యమే అని వాహనదారులు అంటున్నారు. మూలమలుపుల వద్ద వాహనాలు అకస్మాత్తుగా కనబడడంతో ద్విచక్రవాహనాలపై నుంచి కిందపడిన దాఖలాలు కూడా లేకపోలేదు. మూల మలుపులు ప్రదేశాలలో ఆశాఖ అధికారులు సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో ఆ దారిగుండా ప్రయాణించేవారు అతివేగంగా ఇష్టరీతిన ప్రయాణిస్తున్నారు. ఆప్రదేశాలు పిచ్చిమొక్కలతో నిండిపోయి ఉండడంతో ముందు నుంచి వచ్చే వాహనాలు కనబడకపోవడం, ఎదురుగా వాహనాలు ఢీకొట్టడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ ప్రాంతాలలో రాత్రి పూట ప్రయాణం మంచు తోడవడంతో ఆ దారిగుండా



వెళ్లడం వర్ణనాతీతమని ప్రయాణికులు వాపోతున్నారు. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే మూలమలుపులు వల్ల సూచికలబోర్డులతో పాటు పిచ్చి మొక్కలను తొలగించేలా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి. తోట వెంకటేశ్, మర్యాల



ఆయా గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్డపై ఉన్న మలుపుల వద్ద ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి.



నేరేడుచర్ల వాసవి, వనిత క్లబ్‌కు ఇంటర్నేషనల్ అవార్డు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల వాసవీ వనితా క్లబ్బు కు ఇంటర్నేషనల్ అవార్డుకు ఎంపికైనట్లు వాసవీ క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి వెల్లడించారు. తనకి కూడా డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ బాధ్యతలు నిర్వహించినందుకు గాను ఇంటర్నేషనల్ వాళ్లు తన కూడా అవార్డు ప్రకటించడం సంతోషకరమన్నారు. ఆదివారం రాత్రి స్థానిక అన్నపూర్ణా సమేత విశ్వేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన వాసవీక్లబ్ విజయోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నేరేడుచర్ల వాసవీ వనితాక్లబ్బు 2023 సంవత్సరంలో 180 కార్యక్రమాలకు పైగా సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లాలోనే ప్రథమ స్థానం సాధించిందన్నారు. ఇదేవిధంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అవార్డు సైతం కైవసం చేసుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వాసవీ వనితా క్లబ్ కార్యవర్గ సభ్యులందరినీ పట్టు శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే 2024 సంవత్సరపు నూతన కార్యవర్గం విస్తృతస్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐపిసి గరిణె అరుణ, డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కందిబండ వాసంతి , డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాసరావు, వాసవి,వనితా క్లబ్ అధ్యక్షులు కొత్తా లక్ష్మణ్ , వీరవల్లి శ్రీలతా కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులు గజ్జల కోటేశ్వరరావు,పోలిశెట్టి సంధ్య,ట్రెజరర్ పోలిశెట్టి అశోక్ ఆర్యవైశ్య సంఘం మండల పట్టణ అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్ రావు, పాల్వాయి రమేష్ ,గుండా సత్యనారాయణ గెల్లి మహాలక్ష్మి తడకమళ్ళ స్వామి, యాగా శ్రీనివాసరావు, గోళ్ళ సుధాకర్, మా శెట్టి సైదయ్య, మాశెట్టి మోహన్, పాల్వాయి గోపాలకృష్ణ , ఉప్పల పుల్లయ్య పోతుగంటి సత్యనారాయణ, జూలూరు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

నవతెలంగాణ కేతేపల్లి

కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామం వద్ద 65 నెంబర్ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నకిరేకల్ పట్టణానికి చెందిన బొడ్డు సైదులు వయస్సు(45) ఇనుపాముల గ్రామం వద్ద 65 నెంబర్ జాతీయ రహదారిని దాటుతుండగా విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్తున్న ఓ కారు అతివేగంగా వచ్చి వెనుక నుంచి ఢీ కొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సైదులు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరికల్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కేతేపల్లి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ చెప్పారు.

ఘనంగా తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నూతనకల్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు తెలంగాణ ఉద్యమ కారుడు తాడోజ్ వాణి శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆరాధ్య ఫౌండేషన్ నియోజకవర్గ నాయకులు గుగులోతు జయపాల్ నాయక్ తాడోజు ఆచారి లు కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మండల యూత్ అధ్యక్షుడు శివకోటి సోమేశ్వర్ ఉప అధ్యక్షుడు అంగడి ఉపేందర్ నియోజకవర్గ నాయకులు అంబటి రాంబాబు ప్రసన్నకుమార్, శ్రీను వెంకన్న నాయక్, సురేష్ శ్రీకాంత్ బాలాజీ నాగరాజు వివిధ గ్రామాల ఫౌండేషన్ అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు



ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి: కమిషనర్

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 28 తేదీ నుండి వచ్చే నెల 6 వ తేదీ వరకు పట్టణంలో 8 రోజుల పాటు వార్డ్ లలో జరిగే ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ పి.రామానుజుల రెడ్డి ,జిల్లా పరిషత్ సి.ఇ.ఓ.సురేష్ లు విజ్ఞప్తి చేశారు.సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వార్డ్ అధికారులు,అంగన్ వాడి,మెప్మారెవిన్యూ ,ఎలెక్ట్రికల్ ,పోలీస్ డిపార్ట్ మెంట్ వారితో నిర్వహించిన సమీక్ష సమావేశములో వారు మాట్లాడారు. పట్టణంలో ని 48 వార్డ్ లలో డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు వార్డు సభలు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశించిన దరఖాస్తు ఫారం లను లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. దరఖాస్తులను నింపి 8 రోజులలో ఏదో ఒక రోజు వార్డ్ లలో జరిగే సభలలో అందించి రశీదు పొందాలని సూచించారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారము సంబంధిత దరఖాస్తును ఆన్ లైన్ నందు పొందుపర్చబడునని పేర్కొన్నారు.ఈ సమావేశంలో తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి,టౌన్ సి.ఐ రాజశేఖర్, రూరల్ సి.ఐ అశోక్ రెడ్డి,ఎలెక్ట్రికల్ ఏ.డి.ఈ. శ్రీనివాస్,మున్సిపల్ ఇ.ఇ జి.కే.డి.ప్రసాద్ ,మెప్మా పి.డి.రమేష్ నాయక్, డి.ఈ. సత్యారావు,శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, రత్నప్రసాద్ పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-నేరేడుచర్ల



సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ మన రాష్ట్ర నీటిపారుదల, ఆహారం అండ్ పౌర సరఫరాల శాఖామాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని టీఎస్‌సీపీఎస్ఈయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్. యూసుఫ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపారు. ఈ సందర్భంగా వారు మంత్రి గారితో మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారం గా సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొనతం వెంకటరెడ్డి, గంధం ధర్మరాజు, ప్రగాఢ శేఖర్, ప్రసాద్, నాగరాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామానికి చెందిన భూతం కృష్ణయ్య తండ్రి ముత్తయ్య అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తూ ఐఎంఎఫ్ఎల్ మద్యం అమ్ముతున్నాడనే పూర్తి సమాచారంతో సోమవారం అతని ఇంటిపై దాడులు నిర్వహించగా 27 క్వార్టర్(180ఎంఎల్) బాటిల్స్ స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై కే రంగారెడ్డి తెలిపారు. మండలంలో అక్రమంగా ఎవరైనా బెల్ట్ షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

హత్యా..? ఆత్మహత్యా..?

విద్యార్థి మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణమా..!

- విద్యార్థుల ప్రాణాలు గాలిలో దీపాలేనా..!
- ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేయని అధికారులు.. బలవుతున్న సామాన్యులు
- ఇకనైనా ఉన్నతాధికారులు దృష్టి సారించేనా..!

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వ నిబంధన ప్రకారం ఏ అధికారి చేయాల్సిన పనులు ఆ అధికారి చేయకపోవడం వల్ల సామాన్య ప్రజలు బలవుతున్నారు. దానికి ఒక నిదర్శనమే నల్లగొండ జిల్లా కేంద్రంలోని శనివారం చోటు చేసుకున్న సంఘటన. జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్స్ చదువుతు జిల్లా కేంద్రంలోనే ఉన్న లైన్ వాడ ప్రాంతంలో గల ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్‌లో ఉంటున్న తిరుమలగిరి సాగర్, కొంపల్లి గ్రామానికి చెందిన ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. విద్యార్థి ప్రాణాలకు మీదకు తీసుకు వచ్చింది ప్రేమ వ్యవహారమే అని పలువురు చర్చించుకుంటున్నారు. అయితే ఈ విషయానికి సంబంధించి పూర్తి బాధ్యత సంక్షేమ శాఖ అధికారులదేనని ఆరోపణలు వస్తున్నాయి. విద్యార్థి ప్రేమ వ్యవహారం తెలిసినా కూడా హాస్టల్ వార్డెన్, ఆపై అధికారులు తమకేమీ పట్టినట్టు వ్యవహరించారని తెలిసింది.

ప్రభుత్వ ఉత్తర్వులను ఖాతరు చేయని అధికారులు..

ప్రభుత్వ ఉత్తర్వులను ఖాతరు చేయకుండా హిస్టారితిగా వ్యవహరించడం వల్ల విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. నల్లగొండ జిల్లాలోమొత్తం 61 సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లు ఉన్నాయి. అందులో 46 ప్రీమెట్రిక్, 15 పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లు ఉన్నాయి. వీటన్నింటిలో సుమారు నాలుగు వేలకు పైగా విద్యార్థులు వసతి పొందుతున్నారు. హాస్టల్ల నిర్వాహణలో వార్డెన్లు స్థానికంగా ఉండకపోవడమే కాకుండా విధులను గాలికి వదిలేస్తున్నారు. వారు ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళతారో ఎవరికీ తెలియని పరిస్థితి. జిల్లాలో ముగ్గురు ఏఎస్డబ్ల్యూఓలు ఉండాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే ప్రస్తుతం పని చేస్తున్నారు. ప్రతి ఏఎస్డబ్ల్యూ ఓ తన పరిధిలో ఉన్న ప్రతి హాస్టల్‌ను నెలలో రెండుసార్లు తనిఖీ చేసి సంక్షేమ శాఖ జిల్లా అధికారికి నివేదికను అందించాలి. ఇక సంక్షేమ శాఖ అధికారి జిల్లాలో ఉన్న ప్రతి హాస్టల్‌ను నెలలో ఒక్కసారైనా విధిగా తనిఖీ చేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ సైతం సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేయాలి. ఈ మధ్యకాలంలో జిల్లా కలెక్టర్ జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఏ హాస్టల్ ను కూడా ఆయన తనిఖీ చేసిన దాఖలాలు లేవు. నల్లగొండ జిల్లాకు సంబంధించి జిల్లాలో ఉన్న 61 హాస్టళ్లను గత ఐదు నెలలుగా ఏ ఎస్ డబ్ల్యూఓలు తనిఖీ చేయలేదని సంబంధిత అధికారులే చెప్పడం విశేషం.



ఈ ఒక్క హాస్టల్‌కు బయోమెట్రిక్ మినహాయింపా..?

కనిపించని వాచ్‌మెన్

జిల్లా కేంద్రంలోని సంక్షేమ శాఖ హాస్టల్ లో బయోమెట్రిక్ అమలు జరుగుతుంది. అయితే లైన్ వాడలోని బాలుర కళాశాల హాస్టల్ లో గత రెండు సంవత్సరాలకు పైగా బయోమెట్రిక్ పనిచేయకపోవడం విశేషం. ఉదయం, సాయంత్రం ఉండాల్సిన వాచ్ మెన్ కూడా ఇక్కడ కనిపించరు. ఇదే విషయాన్ని అనేకమార్లు సంబంధిత అధికారులు వార్డెన్ ను అడగగా రిపేరు చేపిస్తామని చెప్పిందే తప్ప బాగు చేయించలేదని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికీ పనిచేయకుండానే ఆ బయోమెట్రిక్ మిగిలిపోయింది. వాస్తవానికి బయోమెట్రిక్ పనిచేసి ఉంటే విద్యార్థి ఏ సమయానికి హాస్టల్ కి వచ్చాడు.. అనే విషయం తెలిసి ఉండేది. కొంత కాలం క్రితమే ప్రతి హాస్టల్ లో వాచ్మెన్ లను నియమించినట్లు సంబంధించి అధికారులు పేర్కొంటున్నారు. కానీ ఇక్కడ మాత్రం వాచ్మెన్ లేకపోవడం గమనార్హం.

నేటికీ అందని రిపోర్టులు..

నల్లగొండ జిల్లాలో మూడు డివిజన్ల సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి ముగ్గురు ఏఎస్‌డబ్ల్యూఓ లు ఉండాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే ఎస్‌డబ్ల్యూఓ లు గా కొనసాగుతున్నారు. వారు ప్రతి నెల ఒక్క హాస్టల్‌ను ఒకసారి విజిట్ చేసి, మరోసారి ఇన్స్పెక్షన్ చేయాల్సి ఉంటుంది. జిల్లా కేంద్రంలోని లైన్ వాడ బాలుర, (బి) కళాశాల హాస్టల్ ను ఏ ఎస్ డబ్ల్యూ ఓ గత జూన్ నుండి ఇప్పటివరకు తనిఖీ చేయలేదు. విద్యార్థి మరణం అనంతరం హాస్టల్‌కు వచ్చాడని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఇదే కాకుండా హాస్టల్ కు సంబంధించిన నెలవారి రిపోర్టులు, టూ డైరీలు వివరాలను కూడా గత నవంబర్ 2022 నుండి నేటికీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందించలేదని సమాచారం.



విద్యార్థుల వివరణ..

మిత్రుని మరణంపై తన తోటి స్నేహితులు నవతెలంగాణ కు వివరణ ఇచ్చారు. 22వ తేదీ రాత్రి 10 గంటల వరకు అందరం కలిసే ఉన్నాము. ఇప్పుడు బయటికి వెళ్లాడో తెలియదు. 23వ తేదీ మధ్యాహ్నం 1:30 గంటలకు వాట్సాప్ గ్రూప్ లలో వస్తున్న ఫోటో ఆధారంగా మా ఫ్రెండ్స్ ద్వారా మిత్రుడు చనిపోయిన విషయం తెలిసింది. విషయాన్ని వెంటనే వార్డెన్ మేడం కి చెప్పాము.

కాల్ డేటా వివరణ..

22వ తేదీ రాత్రి 8:50, 8:52, 8:56, 9:29, 10:14 గంటలకు మరణించిన విద్యార్థికి తన తోటి మిత్రుని నుండి ఫోన్ వచ్చినట్లు తెలిసింది. అదేవిధంగా మరణించిన విద్యార్థి తన మిత్రునికి రాత్రి 10:28 కి, 10:33కు 10:58 కి కాల్ చేశారు. ఇదే అతని చివరి ఫోన్ కాల్ అని తెలిసింది.

రిపోర్ట్ వచ్చాకే తెలుస్తుంది: నిర్మల (వార్డెన్)

ఈనెల 22వ తేదీన రాత్రి 10:30 వరకు హాస్టల్‌లోనే ఉన్నాను. విద్యార్థులంతా పడుకున్నాకే నేను వెళ్ళిపోయాను. 23వ తేదీ మధ్యాహ్నం 1: 30 గంటలకు విద్యార్థి చనిపోయినట్లు నాకు ఇతర విద్యార్థుల ద్వారా తెలిసింది. వెంటనే ఏ ఎస్ డబ్ల్యూ ఓ, సంక్షేమ శాఖ జిల్లా అధికారికి సమాచారం అందించాను. పోస్టుమార్టం అనంతరం విద్యార్థి శవాన్ని తల్లిదండ్రులకు అప్పగించాం. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తు పూర్తయితేనే వివరాలు తెలుస్తాయి.



ఎంక్వయిరీ నడుస్తోంది: స్వామి (ఏఎస్‌డబ్ల్యూఓ)

విద్యార్థి మరణం పై ఎంక్వయిరీ నడుస్తుంది. ఎంక్వయిరీ పూర్తయ్యాకే పూర్తి సమాచారం వస్తుంది. వార్డెన్ విషయాన్ని నాకు తెలియపరిచారు. ఆ తర్వాత డిడికి తెలియపరచాను.

రిపోర్ట్ ఇవ్వమని చెప్పాను..శ్రీనివాస్- సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి

పోలీస్ ఎంక్వయిరీ పూర్తి అయినా అనంతరమే ఏం జరిగిందనేది తెలుస్తుంది. విషయం తెలిసిన వెంటనే ఆర్డీవో, కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లాను. విద్యార్థి మరణం పైరిపోర్ట్ ఇవ్వమని వార్డెన్ కు సూచించాను.

ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయ్ జయంతి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతిని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో సోమవారం బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన జయంతి రోజును పార్టీ నాయకులు



చిట్యాలటౌన్‌లో..

సుపరిపాలన దినోత్సవం కూడా జరుపుకుంటారు. గ్రామంలోని గ్రామపంచాయితీ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో... భాజపా బూత్ అధ్యక్షులు నర్సింగ్ వెంకటేష్, గరిశె లింగస్వామి, గరిశె ఎల్లయ్య, పాపని వాసుదేవ్, బొడిగె అంజయ్య, నీల నరసింహ, రెడపాక సురేష్, బస్సు నరసింహ, మైల పరమేష్, బొడిగె మహేష్, బొడిగె యాదయ్య, రెడపాక సురేష్, గంజి నరసింహ, బింగి నవీన్, బండ నవీన్, గరిశె అరవింద్, ఉమ్మెంతల కోటి తదితరులు పాల్గొని వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అలాగే మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో మాజీ ప్రధానమంత్రి భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్ పేయ్ గారి 99 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చెన్నోజు సాయికిరణ్ చారి. బిజెపి సుంకెనపల్లి నాయకులు



చండూర్‌లో..

బుంగ రాజేందర్. ఆవుల స్వామిగిరి. బాతరాజు రఘు.ఆవుల సురేష్. ఆవుల మహేష్. బుంగ వంశీ చరణ్. సూర్యప్రకాష్. ప్రవీణ్. మణి. తదితరులు పాల్గొన్నారు.

చండూరు : స్థానిక పట్టణ లో బీజేపీ అధ్వర్యం లో భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయీ 99 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్లు, బ్రెడ్ రోగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కోమటి వీరేశం,పట్టణ ప్రధాన కార్యదర్శులు తడకమళ్ల శ్రీధర్, పందుల సత్యం గౌడ్, రవిరాల శ్రీను, బోడ ఆంజనేయులు, కళ్లెం సుఖేందర్ రెడ్డి, పులకరం నాగరాజు, మాదగోని స్వామి, తోకల రవీందర్, పేర్ల గణేష్,పగిళ్ల రాజు, భూతరాజు స్వామేష్, భూతరాజు స్వామి, చిట్టిప్రోలు వెంకటేశం,కోమటి ఓంకారం ,చెరుపల్లి కృష్ణ, మారగోని వెంకన్న, ఆస్కాని శ్రీను, నల్ల శ్రీను, సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్: మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి



మిర్యాలగూడ రూరల్..

జయంతిని సోమవారం పట్టణంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిల్లంచర్ల అభి ఆధ్వర్యంలో అన్నదానం చేసారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదినేని శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అటల్ బిహారీ వాజ్పేయి పార్టీలోనే కాదు వారు నమ్మిన వాళ్ల పాటించిన సిద్ధాంతాన్ని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఎన్నడూ మరవరని, అంత్యోదయ ధ్యేయంగా పేద ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తుంటామన్నారు. అటల్జీ ఆశయ సాధన కోసమే పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్ పెద్దమ్మ భరత్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దమ్మ వెంకన్న, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిలుకూరి శ్యామ్, బంటు గిరి, ఎడ్ల రమేష్, నవీన్, అశోక్, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



త్వరలో ఇంటింటికి అయోధ్య పూజిత అక్షింతలు

- జెండా ఊపి ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట లో ఇంటింటికి అయోధ్య పూజిత అక్షింతలు త్వరలో అందనున్నాయి. అయోధ్య పూజిత అక్షింతలు చేరుకున్న సందర్భంగా సోమవారం, భక్తులు అక్షింతల కలశానికి ఘనంగా శోభయాత్ర ర్యాలీగా స్వాగతం పలికారు. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని, టెంకాయ కొట్టి, జండా ఊపి ప్రారంభించారు. అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రతి కుటుంబానికి ప్రసాదంగా పూజిత అక్షింతలు అందజేయాలని నిర్ణయించారు. జనవరి 22, 2024న అయోధ్యలో రామ మందిరంలో రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవం జరగనుంది. ఈలోగా భారత దేశంలోని ప్రతి కుటుంబానికి ఈ అయోధ్య పూజిత అక్షింతలు అందజేయాలని ట్రస్ట్ వారు నిర్ణయించారు. దీంట్లో భాగంగా గత నెల విమాన మార్గం ద్వారా తెలంగాణ రాష్ట్రానికి పూజిత అక్షింతలు చేరుకున్నాయి. డిసెంబర్ ఆరవ తేదీన మన జిల్లాకు చేరాయి. జనవరి 1 నుండి 15వ తేదీ వరకు ప్రతి ఇంటికి కార్యకర్తల బృందం తిరిగి అక్షింతలు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో భరత్ గౌడ్, కౌన్సిలర్ మల్లేష్, ఎరుకల హేమేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బస్సులు లేక ప్రయాణికుల గోస

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బస్సుల్లో ఫ్రీ ప్రయాణం ప్రవేశపెట్టినప్పటి నుంచి మహిళ తో బస్సులు కిక్కిరిసి పోతున్నాయి. నార్కట్ పల్లి బస్టాండ్ కు కేవలం, ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల కే పరిమితం కావడంతో. ప్రతి బస్సు లో కిక్కిరిసిపోతున్నారు. క్రిస్మస్ సెలవులు కా వడంతో దేవాలయాలకు, బంధువుల ఇండ్లకు మహిళలు ఎక్కువ మంది రాకపోకలు జరపడంతో సోమవారం రాత్రి 10 గంటల వరకు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.